ఆదివారం 26 మే 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## టీడీపీ కార్యకర్త శేషాద్రిపై దాడి దారుణం

వైసీపీ మూకల ఆటకట్టిస్తామని చంద్రబాబు హెచ్చరిక

3

# జవహర్.. భూ బకాసుర్!!



- ఉత్తరాంధ్రలో భారీ అసైన్డ్ భూ మాయ
- రూ.2వేల కోట్ల విలువచేసే 800 ఎకరాలు హాంఫట్
- భోగాపురం ఎయిర్‌పోర్టు చుట్టూ భూములు స్వాహా
- జీవో 596ను అడ్డం పెట్టుకొని భూకుంభకోణం
- ఎన్నికల హడావుడిలో జనం దృష్టి మరల్చి..
- నెలముందు.. ఇల్లు చక్కబెడుతున్న సీఎస్
- వైసీపీ రాదన్న భయంతోనే కంగారు రిజిస్ట్రేషన్లు
- బాంబుపేల్చిన జనసేన నేత పీతల మూర్తి యాదవ్

2

## దళితుల భూములు దోచుకున్న జవహర్‌రెడ్డి

టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య ధ్వజం



- వేల కోట్ల విలువ చేసే అసైన్డ్ భూములు స్వాహా చేశారు
- దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్నట్లుగా సీఎస్ భూదోపిడీ
- దళితుల అసైన్డ్ భూములు అప్పనంగా కుమారుడికి కట్టబెట్టేందుకే జీవో నెం.596
- ఈసీ స్పందించి సీబీఐ విచారణకు ఆదేశించాలి
- జవహర్‌రెడ్డి పాస్ పోర్టు సీజ్ చేసి, నిరంతర నిఘా పెట్టాలి

- వివరాలు 3 పేజీలో..

## పొలిటికల్ పెన్‌కౌంటర్



సార్వత్రిక ఎన్నికల గెలుపుపై వైసీపీకి ఆశ చావడం లేదు. ప్రపంచం మొత్తం వైసీపీ ఓటమిపై ఫిక్సైపోయినా.. మంత్రి బొత్స 175 స్థానాల్లో గెలుస్తామని ప్రకటించడం ఎన్నికల జోక్‌లా మారింది. ఇప్పటికే సగం చచ్చివున్న ఫ్యానుగాళ్ళు బొత్స పిచ్చిమాటలతో తలలు పట్టుకుంటున్నారు.

కళ్లముందు ఓటమిగా
కానవచ్చు.. స'దృశ్యం'!
అత్యాశతో బతుకుతోంది
వైసీపీ.. సమస్తం!!

అతి-భారీ పోలింగుతో
వై'నాట్'కు పడెను నాటు!
ఫ్యానుగాళ్ల దాంబికాలు
పార్టీకే.. మహా వేటు!!

స్థాయిమరచి వాగినారు
అహంకార వై-దొరలు!
దెబ్బమీద దెబ్బతోటి..
గైర్హాజరె.. బీరువులు!!

పోలింగుకు ముందంతా..
దమ్ముజూపే 'దౌర్జన్యం'!
బాబు, పవను బలంముందు
దిగజారెను గుండెధైర్యం!!

-మహాదేవ

## కౌంటింగ్‌కు అప్రమత్తం

- జిల్లాలకు ప్రత్యేక పోలీసు అధికారులు
- పల్నాడుకు అత్యధికంగా 8 మంది



- వివరాలు 3 పేజీలో..



## అయినవారికి ఐఏఎస్ కట్టబెట్టేందుకు ఆరాటం

సీఎస్ జవహర్‌రెడ్డిపై మండిపడ్డ దేవినేని

6

## 6వ దశలో 59 శాతం పోలింగ్

- వివరాలు 10 పేజీలో..

## గేమింగ్ జోన్‌లో అగ్ని ప్రమాదం

# 12 మంది చిన్నారులు సహా 24మంది మృతి

గుజరాత్‌లో విషాదం

- వివరాలు 5 పేజీలో..



చైతన్యరథం

# జవహర్.. భూ బకాసుర్!!



- ఉత్తరాంధ్రలో భారీ అసైన్డ్ భూ మాయ
- రూ.2వేల కోట్ల విలువచేసే 800 ఎకరాలు హాంఫట్
- భోగాపురం ఎయిర్‌పోర్టు చుట్టూ భూములు స్వాహా
- జీవో 596ను అడ్డం పెట్టుకొని భూకుంభకోణం
- ఎన్నికల హడావుడిలో జనం దృష్టి మరల్చి..
- నెలముందు.. ఇల్లు చక్కబెడుతున్న సీఎస్
- వైసీపీ రాదన్న భయంతోనే కంగారు రిజిస్ట్రేషన్లు
- బాంబుపేల్చిన జనసేన నేత పీతల మూర్తి యాదవ్

అమరావతి (చైతన్య రథం): సార్వత్రిక ఎన్నికల హడావుడిలో రాష్ట్రంవుంటే.. రాష్ట్రాన్ని చక్కదిద్దాల్సిన ప్రభుత్వ పెద్ద ఇల్లు చక్కబెట్టుకునే పనిలో నిమగ్నమయ్యాడు. మరో నెలరోజుల్లో ఉద్యోగ బాధ్యతల నుంచి విముక్తుడుకానున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శే.. వెళ్తూ వెళ్తూ ఓ రెండువేల కోట్ల ప్రజాధనం పాకెట్‌లో పెట్టుకుపోవడానికి ఏర్పాట్లు చేసుకున్నాడు. వచ్చేది వైసీపీ ప్రభుత్వమే అయితే ఈ కుంభకోణం వెలుగు చూసేది కాదు. కూటమి గెలుపు ఖాయమైందన్న అంచనాలు బలంగా వినిపిస్తున్న తరుణంలో.. వెళ్తూ వెళ్తూ చేతికందింది చంకలో పెట్టుకుని పోవడానికి ప్రభుత్వ పెద్ద ప్రణాళిక వేసుకున్నట్టే కనిపిస్తోంది. ముఖ్యమంత్రి జగన్‌కు అవిభక్త విధేయుడిగా పేరుబడిన ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి భూకుంభకోణం బహిర్గతమయ్యేసరికి.. పాలకపక్ష కీలకనేతలే ముక్కున వేలేసుకుంటున్నారు. విధివిధానాలు తుంగలో తొక్కైనా.. జగన్ సర్కారును మళ్లీ గద్దెనెక్కించేందుకు వీరోచిత విధి నిర్వహణకే సిద్ధపడిన జవహర్‌రెడ్డి భూబాగోతం రాష్ట్రంలో ప్రకంపనాలు సృష్టిస్తోంది. రాష్ట్ర యంత్రాంగాన్ని నడిపించే కీలక బాధ్యతల్లో ఉండి.. ప్రభుత్వాధినేత వెన్నంటి నీడలా వ్యవహరిస్తున్న సీఎస్‌ను ఆ స్థానం నుంచి తప్పించమంటూ సార్వత్రిక ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినపుడే -తెలుగుదేశం పార్టీ కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరింది. ప్రధాన కార్యదర్శి పదవిలో జవహర్‌రెడ్డి, రాష్ట్ర పోలీస్ బాస్‌గా రాజేంద్రనాథ్ రెడ్డి ఉన్నంత వరకూ.. సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛంగా, శాంతియుతంగా జరిగే అవకాశం ఉండదంటూ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న తరుణంలోనూ తెదేపా పలుమార్లు ఈసీకి విజ్ఞప్తి చేస్తూ వచ్చింది. డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిపై వేటుపడిందిగానీ, సీఎస్ జవహర్‌రెడ్డిపై కేంద్ర ఎన్నికల సంఘం ఎలాంటి చర్యా తీసుకోలేకపోయింది. అప్పటికే భూబదలాయింపు వ్యవహారంలో తీవ్రంగా నిమగ్నమైవున్న జవహర్‌రెడ్డి.. భారీ ప్రయత్నాలతోనే తన సీటును పదిలం చేసుకున్నారు. కొట్టేసిన అసైన్డ్ భూములను బినామీల పేరిట ట్రాన్స్‌ఫర్ చేయించే పనుల్లో జవహర్ రెడ్డి తీవ్ర తలమునకలైవున్న తరుణంలో -కుంభకోణం తీగ కదిలి డొంకంతా బయటపడింది. ఉత్తరాంధ్రాలో రెండు వేల కోట్ల రూపాయల విలువ చేసే అసైన్డ్ భూములను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జవహర్‌రెడ్డి కొట్టేశారంటూ విశాఖపట్నానిక చెందిన జనసేన పార్టీ సీనియర్ నేత పీతల మూర్తియాదవ్ బాంబుపేల్చారు. రాష్ట్రంలో ఒకపక్క ఎన్నికల హింసమీద విచారణ జరుగుతుంటే, సీఎస్ విశాఖవచ్చి భూ వ్యవహారాలు చక్కబెట్టుకుంటున్నారని మీడియా ముందు కుండబద్దలుకొట్టారు.

## ఇదీ భూదందా సాగిన విధానం..

సీఎస్ కొట్టేసిన భూముల్లో ఎస్సీ, ఎస్టీలకు గత ప్రభుత్వాలు ఇచ్చిన అసైన్డ్ భూములు ఎక్కువగా ఉన్నాయని, పాలకపక్షం వైసీపీతో అంటకాగుతున్న జవహర్‌రెడ్డి ఇదే అదనుగా భూముల మార్పిడికి జీవో 596 జారీ చేసి, దాని ఆధారంగా భూ దోపిడీకి తెరలేపారని మూర్తియాదవ్ సంచలనమే రేపారు. భోగాపురం ఎయిర్‌పోర్టుపై సమీక్ష సాకుతో నాలుగు రోజుల కిందట విశాఖకు వచ్చిన సీఎస్ జవహర్.. భూముల రిజిస్ట్రేషన్ పని చక్కబెట్టుకున్నారని సంచలన విషయాలు వెల్లడించారు. 'నెల రోజుల్లో పదవీ విరమణ చేయనున్న సీఎస్ జవహర్‌రెడ్డి భారీగా భూ అక్రమాలకు తెరలేపారు. ఉత్తరాంధ్రలో రూ.2వేల కోట్ల విలువైన అసైన్డ్ భూములను కొట్టేశారు. ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు స్వీకరించాకే.. భూముల మార్పిడి జీవో 5898 ఇచ్చారు. ఆ జీవో ఆధారంగానే సీఎస్ కుమారుడు విశాఖలో 800 ఎకరాలకు పైగా భూములు చేజిక్కించుకున్నారు. 400 ఎకరాల ఎస్సీ, బీసీ అసైన్డ్ భూములను బినామీల పేరిట సొంతం చేసుకున్నారన్నది నిజం. విశాఖ, విజయనగరం జిల్లాల్లోని అసైన్డ్ భూములపై కన్నేసిన సీఎస్.. కుమారుడిని రంగంలోకి దింపారు. ఇక్కడి భూములను మింగేసేందుకు ముందుగా బినామీ ముఠాలను ఏర్పాటు చేసుకున్నారు. ఎకరం రూ.2 కోట్లు పలికే భూములను ఐదారు లక్షలకే జవహర్‌రెడ్డి ముఠా ఒప్పందాలు చేసుకుంది. వైకాపా ప్రభుత్వం మళ్లీ రాదన్న భయంతో హడావుడి రిజిస్ట్రేషన్లకు సిద్ధమయ్యారు. ఈసీ జోక్యం చేసుకొని అక్రమ భూ రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలి. రాష్ట్రవ్యాప్తంగా మార్చినుంచి జరిగిన రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలి. అసైన్డ్ భూములు కొట్టేసిన వైకాపా నేతలు, ఐఏఎస్‌లపై సీబీఐ విచారించాలి" అని పీతల మూర్తియాదవ్ డిమాండ్ చేశారు.

## 800 ఎకరాలకు పైగా డీల్ నడిచింది..

సీఎస్ జవహర్ రెడ్డి తన కుమారుడిని బినామీగాపెట్టి 800 ఎకరాలకు పైగా భూముల డీల్ చేశారన్నది మూర్తి ఆరోపణ. ఎన్నికల ముందే అడ్వాన్సులు తీసుకున్న అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్లు ఇప్పుడు చకచకా జరిగిపోతున్నాయి. పని త్వరగా పూర్తి చేయాలని అధికారులమీద సీఎస్ జవహర్‌రెడ్డి తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్టు తెలుస్తోంది. అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్లు రద్దు చేసి, సీబీఐతో విచారణ జరిపిస్తే.. సంచలన విషయాలు బయటపడతాయన్న వాదన వినిపిస్తోంది.

## రోమ్ తగలబడుతుంటే..

రోమ్ నగరం తగలబడుతుంటే చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు.. రాష్ట్రం మొత్తం ఎన్నికల హింసతో రగులుతుంటే.. సీఎస్ జవహర్ మాత్రం విశాఖ వచ్చి భూ వ్యవహారాలు చక్కబెట్టుకుంటున్నాడని మూర్తియాదవ్ విమర్శలు గుప్పించారు. ప్రజలకు ఎలాంటి అనుమానం రాకుండా.. భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు పరిశీలనకు వచ్చానని, సీఎం జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ ప్రమాణ స్వీకారం ఏర్పాట్లూ సమీక్షించినట్టు చెప్పడం విడ్డూరమన్నారు. జగనన్న పేద ప్రభుత్వంలో ప్రధాన కార్యదర్శి ఒక్క విశాఖలోనే రెండు వేల కోట్ల భూములు కొట్టేస్తే.. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడెక్కడ ఇంకెంత కొట్టేశారో దర్యాప్తుతో వెలికి తీయాలని మూర్తియాదవ్ డిమాండ్ చేశారు. దేశంలో సివిల్ సర్వెంట్లు నిరాంతపోయేలా... రాజకీయ నేతలు షాక్‌కు గురయ్యేలా... వేలకోట్ల భూ కుంభకోణానికి నెల రోజుల్లో పదవీ విరమణ చేయనున్న సీఎస్ జవహర్‌రెడ్డి తెరలేపారని దుయ్యబట్టారు. ఇప్పటికే ఉత్తరాంధ్ర జిల్లాల్లో వెయ్యి కోట్ల పైచిలుకు ధర పలికే 400 ఎకరాల ఎస్సీ, బీసీల అసైన్డ్ భూములను కుమారుడిని అడ్డంపెట్టి బినామీల పేరిట చేజిక్కించుకున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. మరో 400 ఎకరాలకుపైగా భూములను ఆగమేఘాల మీద రిజిస్ట్రేషన్ చేయించేందుకు యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తున్నారన్నది విశాఖలో వినిపిస్తోన్న మాట.

## ఈసీ ఆగ్రహం పట్టని సీఎస్!

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజు, తరువాతా రాష్ట్రంలో తలెత్తిన ఎన్నికల హింసపై ఈసీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినా.. సీఎస్‌కు చీమకుట్టినట్టు కూడా లేదు. పైగా రాష్ట్ర ప్రజల దృష్టిమొత్తం దానిపై ఉండగానే.. విశాఖ వచ్చి అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ల వ్యవహారాన్ని సమీక్షించి మరింత వేగంగా పని పూర్తయ్యేలా తన అధికారంతో క్రిందిస్థాయి సిబ్బందిపై వత్తిడి తీసుకొచ్చినట్టు తెలుస్తోంది.

## జీవో 596ను అడ్డం పెట్టుకొని...

నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలంటూ సీఎం జగన్‌రెడ్డి కపట ప్రేమ చూపిస్తూనే.. వారి చేతుల్లోవున్న కొద్దిపాటి అసైన్డ్ భూములు లాక్కునేందుకు వీలుగా జీవో 596 తెచ్చారు. ఆ జీవో ప్రకారమే.. అసైన్డ్ భూములను వారసులకు, అనుభవదారులకు ఫ్రీహోల్డ్ సర్టిఫికేట్ జారీచేసి భూమిపై సర్వ హక్కులూ కల్పించారు. అంటే ఫ్రీహోల్డ్ సర్టిఫికేట్ జారీ అయితే భూములను 22ఏ నుంచి తప్పిస్తారన్న మాట. ఈమేరకు సెక్షన్ 35 ఆఫ్ 2023 పేరిట చట్టం చేశారు. దీంతో ఇష్టానుసారంగా అసైన్డ్ భూములను అమ్ముకోవచ్చు. దీన్ని ఆసరా చేసుకుని.. జీవో రాకముందే జవహర్‌రెడ్డి అసైన్డ్ భూములు ఎక్కువగావున్న విశాఖ, విజయనగరం జిల్లాలపై కన్నేసి కుమారుడిని రంగంలోకి దింపారు. జవహర్ తనయుడు, తన ముఠాను రంగంలోకి దింపి బెదిరించి, భయపెట్టి ఐదు, పది లక్షలకే ఎకరా చొప్పున కొన్ని వందల ఎకరాలు అగ్రిమెంట్లు చేసుకొన్నారు. బహిరంగ మార్కెట్‌లో ఎకరా రెండు కోట్లుకు పైగా ఉన్నచోట కూడా ఎకరా ఐదారు లక్షలకే జవహర్ రెడ్డి ముఠా ఒప్పందాలు చేసుకొని అడ్వాన్సులు ముట్టజెప్పినట్టు సమాచారం.

## వైసీపీ ప్రభుత్వం రాదన్న భయంతో...

పోలింగ్ వరకూ భూముల గురించి పెద్దగా పట్టించుకోని జవహర్‌రెడ్డి ముఠా.. సీఎం జగన్ విదేశీయానానికి వెళ్లగానే.. భూముల రిజిస్ట్రేషన్లపై మంత్రాంగం మొదలెట్టారు. కౌంటింగ్ తేదీకి నాలుగైదు రోజుల ముందుగానే భూముల రిజిస్ట్రేషన్లు పూర్తి చేసేందుకు విశాఖ, విజయనగరం అధికారులపై తీవ్ర వత్తిడి తీసుకొచ్చి అర్ధరాత్రి వరకూ పనులు చేయిస్తున్నట్టు మూర్తియాదవ్ ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం తిరిగి రాకపోతే తనను వెంటనే పదవిలోనుంచి తప్పించే ప్రమాదం వుందని గ్రహించిన జవహర్ రెడ్డి, రాష్ట్ర పాలనను పక్కనపెట్టి అమరావతి నుంచి వ్యవహారాలను సమీక్షించడం మీదే సమయం వెచ్చిస్తున్నారని స్పష్టం చేశారు.

## భోగాపురం విమానాశ్రయం కేంద్రంగా..

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం చుట్టూవున్న వందల ఎకరాల అసైన్డ్ భూములపైనే జవహర్ కన్నేసినట్టు కనిపిస్తోంది. విమానాశ్రయం ఏడాదిలో పూర్తికానున్నందున, చుట్టుపక్కల భూములకు మంచి డిమాండు ఉంటుందన్న భావనతో వాటిని చేజిక్కించుకున్నట్టు తెలుస్తోంది. భోగాపురం విమానాశ్రయానికి దగ్గరలోవున్న విజయనగరం జిల్లా పరిధిలో పూసపాటిరేగ, డెంకాడ, నాతవలసలలో పెద్ద సంఖ్యలో భూములు రిజిస్ట్రేషన్లు ప్రస్తుతం జరుగుతున్నాయని మూర్తియాదవ్ చెప్పారు. వీటితోపాటు విశాఖ జిల్లా పరిధిలోని అత్యంత విలువైన ఆనందపురం, పద్మనాభం, భీమిలి మండలాల్లో వందలాది ఎకరాలను జవహర్‌రెడ్డి టీం చేజిక్కించుకొందన్నది మూర్తియాదవ్ చేస్తోన్న ఆరోపణ.

గుడిలోవ, గండిగుండం, తర్లువాడ, గిరజాల, రామవరం, రావాడ, రావివలస, ముక్కాం, నవరపల్లి, తూడెం, బీటీ కల్లాలు, భీమ దొరపాలెం, ఐనాడ కనమాం తదితర గ్రామాల్లో జవహర్‌రెడ్డి వత్తిడితో వందల ఎకరాలు చేతులుమారి రిజిస్ట్రేషన్లు జరిగిపోతున్నాయి. వైసీపీ నేతలు రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి ముఠా, మంత్రి మేరుగు నాగార్జున ముఠా, సీఎం సతీమణి వైఎస్ భారతి పేరిట ఒక ముఠా ఈ ప్రాంతాల్లో భూములను చేజిక్కించుకుంటున్నట్టు బలంగా వినిపిస్తోంది. ఈ ముఠాలను తాజాగా జవహర్ రెడ్డి ముఠా డామినేట్ చేసింది. ఎన్నికల సంఘం జోక్యం చేసుకొని అక్రమంగా, అన్యాయంగా జరుగుతున్న అసైన్డ్ భూములు రిజిస్ట్రేషన్లను నిలిపివేసి.. వైసీపీ నేతలు, ఐఏఎస్‌లపై సీబీఐ విచారణ జరపాలని మూర్తియాదవ్ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే, తానుగాని, తన కుటుంబంగానీ విశాఖ పరిసరాల్లో ఎలాంటి అసైన్డ్ భూములు కొనుగోలు చేయలేదని సీఎస్ జవహర్ రెడ్డి చెబుతున్నారు. పీతల మూర్తియాదవ్ ఆరోపణలు పూర్తిగా నిరాధారమని కొట్టిపారేశారు.



చైతన్యరథం

# దళితుల భూములు దోచుకున్న జవహర్‌రెడ్డి

## టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య ధ్వజం

- వేల కోట్ల విలువ చేసే అసైన్డ్ భూములు స్వాహా చేశారు
- దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లుగా సీఎస్ భూదోపిడీ
- దళితుల అసైన్డ్ భూములు అప్పనంగా కుమారుడికి కట్టబెట్టేందుకే జీవో నెం.596
- ఈసీ స్పందించి సీబీఐ విచారణకు ఆదేశించాలి
- జవహర్‌రెడ్డి పాస్ పోర్టు సీజ్ చేసి, నిరంతర నిఘా పెట్టాలి



అమరావతి(చైతన్యరథం): దొంగలు, దొంగలు ఊళ్లు పంచుకున్నట్లుగా జగన్‌రెడ్డి గ్యాంగ్ పేదల భూములను దోచుకొని, పంచుకుంటున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. విశాఖలో దళితులకు గతంలో ప్రభుత్వాలు ఇచ్చిన అసైన్డ్ భూములను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జవహర్‌రెడ్డి కుమారుడు దోచుకునేందుకు ప్రయత్నించడం దారుణమన్నారు. పేదవాడి భూములు కొట్టేసేందుకే సీఎస్ జవహర్‌రెడ్డి జీవోలు విడుదల చేస్తున్నారా అని ప్రశ్నించారు. సుమారు రూ.4 వేల కోట్లు విలువచేసే 800 ఎకరాల అసైన్డ్ భూములను తన కుమారుడికి అప్పనంగా కట్టబెట్టేందుకు జీవో నెం.596 ను సీఎస్ విడుదల చేయడం ఘోరాతిఘోరం అన్నారు. రాష్ట్రంలోని ఐఏఎస్ అధికారులకు ఆదర్శంగా నిలబడాల్సిన సీఎసే బరితెగించి భూ బకాసురుడి అవతారం ఎత్తితే రాష్ట్రంలో ఇక పేదలకు న్యాయం చేసేదెవరు? న్యాయం చేయాల్సిన స్థానంలో ఉన్న సీఎస్.. తానే అన్యాయాలు చేస్తుంటే పేదల గతేమిటో అర్థం కావడం లేదు. గతంలో పేదలైన వృద్ధులను ఇబ్బంది పెట్టకుండా ఇళ్లవద్దనే పింఛన్లు ఇవ్వాలని టీడీపీ తరపున మేము వెళ్లి సీఎస్ జవహార్ రెడ్డిని అడిగితే... చస్తే చావనివ్వండి అన్నట్లు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. పేద ప్రజల ఉసురుపోసుకోవడం వల్లనే సీఎస్ జవహర్‌రెడ్డి భూ బాగోతం బయట పడింది. ఇలా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులే దోపిడీలకు పాల్పడితే ఇక న్యాయం కోసం ప్రజలు ఎవరి దగ్గరకు వెళ్లాలని వర్ల ఆవేదన వ్యక్తం చేశారు.

### ఉత్తరాంధ్రను దోచేశారు

ఉత్తరాంధ్రలో దాదాపు 60శాతం భూములను కడప వాళ్లే కొట్టేశారు. కడప వాళ్లకి ఇక్కడ పనేంటని గతంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు కూడా అన్నారు. పేద దళితులకు జీవనోపాధి కోసం ప్రభుత్వమిచ్చిన అసైన్డ్ భూములను మదించిన ఏనుగుల్లాంటి ఇటువంటి అధికారులు, వారి అండతో రాజకీయ నాయకులు కొట్టేయడం దుర్మార్గం, పాపం కూడా. గతంలో కూడా జగన్‌రెడ్డి తండ్రి, తాత కూడా వేలాది ఎకరాల దళితుల భూములు దిగమింగి, సాక్షాత్తు శాసనసభలోనే అంగీకరించిన విషయం అందరికీ తెలిసిందే. దళితుల అసైన్డ్ భూములు కొనకూడదు, ఆక్రమించకూడదు అని చట్టాలున్నా ఎంతోమంది అధికారులు, బరితెగించిన రాజకీయ పెద్దలు, డబ్బు మదంతో కొట్టుమిట్టాడుతున్న వారు.. దళితుల అవసరాలను ఆసరాగా తీసుకొని కొద్దో గొప్పో డబ్బు వాళ్ల ముఖాన కొట్టి... వేలు కోట్ల విలువ చేసే అసైన్డ్ భూములను దోచేశారు. ఆ దళితులు మాత్రం భూమి లేని పేదవారిగా మునుపటి స్థితిలోనే మగ్గుతున్నారని వర్ల అన్నారు.

### సీఎస్‌ను ఈసీ నియంత్రించాలి

చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే దళితుల అసైన్డ్ భూములను దోచుకున్న వారందరిపైనా చర్యలు తీసుకుంటాం. అధికారాన్ని అడ్డం పెట్టుకుని, దళితుల భూములను కాజేసి, వారికి అన్యాయం చేస్తున్న సీఎస్ జవహర్‌రెడ్డి, ఆయన కుమారుల్లాంటి ఘరానా పెద్దలను వదలకుండా శిక్షించి, వారి వద్ద నుండి అసైన్డ్ భూములు స్వాధీనం చేసుకొని, రాష్ట్రంలోని పేదవారికి పంచాలని, అవసరమైతే అసైన్డ్ భూములను కొట్టేసిన భూబకాసురులపై 'ఒక కమిషన్' వేయాలని కూడా చంద్రబాబును కోరతాం. సీఎస్ జవహర్‌రెడ్డి ఈ రోజు నుండి ఏ ఫైల్ మీద సంతకం చేయకుండా, ముఖ్యంగా భూ వ్యవహారాలకు చెందిన ఫైల్స్ చూడకుండా ఎన్నికల సంఘం నియంత్రించాలి. విశాఖకు చెందిన ఏ అధికారి కూడా సీఎస్‌ను కలవకుండా నిరోధించాలి. దేశంలోని అన్ని ఎయిర్ పోర్టులను అలెర్ట్ చేసి సీఎస్ జవహర్‌రెడ్డి విదేశాలకు పారిపోకుండా పాస్‌పోర్ట్‌ను స్వాధీన పరుచుకోవాలి. ఆయన కదలికలపై నిరంతర ఇంటెలిజెన్స్ నిఘా పెట్టాలని వర్ల డిమాండ్ చేశారు.

### సీబీఐ విచారణకు ఆదేశించాలి

సీఎస్ భూ దోపిడీపై కేంద్ర ఎన్నికల సంఘం స్పందించి, సీబీఐ దర్యాప్తుకు ఆదేశించి, ఈ వ్యవహారంలో పూర్తి నిజానిజాలు బయటకు తీయాలి. భూ కబ్జాదారులపైన, కఠిన చర్యలు తీసుకోవాలి. జవహర్‌రెడ్డి రిటైర్ కాకముందే విచారణ పూర్తి చేయాలి. శుప్తచేతనావస్థలో సీఎస్‌ను పెట్టి, ఆయనను విచారించి, ఆయన భూ బాగోతాలను ప్రజలకు తెలియజేయాలి. గత ఐదేళ్లుగా విశాఖ, విజయనగరం జిల్లాల్లో జరిగిన భూముల క్రయ విక్రయాలపై కూడా 'మరో కమిషన్' వేసి విచారణ జరిపించాలని చంద్రబాబును కోరుతామని వర్ల తెలిపారు.

## టీడీపీ కార్యకర్త శేషాద్రిపై దాడి దారుణం

### వైసీపీ మూకల ఆటకట్టిస్తామని చంద్రబాబు హెచ్చరిక

అమరావతి(చైతన్యరథం): చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం 89-పెద్దూరులో టీడీపీ కార్యకర్త శేషాద్రిపై దాడి ఘటన దారుణమని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. తమ కార్యకర్త శేషాద్రిపై వైసీపీ శ్రేణుల దాడిని ఖండిస్తున్నట్టు తెలిపారు. ఓటమి ఖాయమని తెలియడంతో విచక్షణ కోల్పోతున్నారని చంద్రబాబు మండిపడ్డారు. అందుకే టీడీపీ కార్యకర్తలపై వైసీపీ శ్రేణులు, రౌడీలు దాడులకు పాల్పడుతున్న సంఘటనలు ఎక్కువవుతున్నాయని పేర్కొన్నారు. దాడులకు పాల్పడిన వారిపై పోలీసులు చర్యలు చేపట్టాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. అల్లర్లు సృష్టించాలని చూస్తున్న వైసీపీ మూకల ఆటకట్టిస్తాం అని హెచ్చరించారు.

## పిల్లిని ఎలుక తరమటం ఇక్కడే చూస్తాం

### పిన్నెల్లి వ్యవహారంపై పీవీ రమేష్ వ్యంగ్యం

అమరావతి: ఏపీలోని వ్యవస్థల పరిస్థితిపై మాజీ ఐఏఎస్ అధికారి పీవీ రమేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మాచర్ల గొడవలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వ్యవహారం ప్రస్తావిస్తూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పీవీ రమేష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమకు కూడు పెట్టే చేతిని ఎవరైనా పట్టుకుంటారా అంటూ.. పరోక్షంగా పోలీసుల తీరును తప్పుబట్టారు. అంటూ వ్యంగ్యోక్తిఎలుక.. పిల్లిని తరమడం ఇక్కడే చూస్తామనే క్యాప్షన్‌తో ట్వీట్ చేశారు. ఏపీలో పోలీసులు, రెవెన్యూ సిబ్బంది 7 రోజులు.. 24 గంటలు ఎమ్మెల్యే సేవలో తరిస్తున్నారని వ్యాఖ్యానించారు. డబ్బు, కండ బలమే ఏపీలో పోలింగ్ రూల్‌గా మారిందన్నారు. ఈ క్యాన్సర్ మనం ఊహించిన దానికంటే వేగంగా, విషపూరితంగా విస్తరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

# కౌంటింగ్‌కు అప్రమత్తం

### జిల్లాలకు ప్రత్యేక పోలీసు అధికారులు | పల్నాడుకు అత్యధికంగా 8 మంది

అమరావతి(చైతన్యరథం): ఎన్నికల కౌంటింగ్‌కు సమయం దగ్గర పడుతుండడం, ప్రస్తుత హింసాత్మక ఘటనల నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా జిల్లాలకు ప్రత్యేక పోలీస్ అధికారులను నియమించారు. పలు జిల్లాల్లో పోలింగ్ రోజు, అనంతరం జరిగిన హింసాత్మక ఘటనల నేపథ్యంలో కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించేందుకు జిల్లాలకు ప్రత్యేక పోలీస్ అధికారులను నియమిస్తూ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా శనివారం ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాలకు అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ స్థాయి అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 56 మంది పోలీస్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారు. శనివారం సాయంత్రంలోగా ఆయా జిల్లాల ఉన్నతాధికారులకు రిపోర్ట్ చేయాలని ప్రత్యేక పోలీస్ అధికారులను డీజీపీ ఆదేశించారు. సున్నితమైన ప్రాంతాల్లో శాంతిభద్రతల బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగించాలని ఆయా జిల్లాల ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. పల్నాడుకు అత్యధికంగా 8 మంది పోలీస్ అధికారులను కేటాయించారు. పల్నాడుకు కేటాయించిన అధికారుల్లో ఆరుగురు అడిషనల్ ఎస్పీలు, ఇద్దరు డీఎస్పీలు ఉన్నారు. కాగా పోలింగ్, రోజు, ఆ తర్వాత రాష్ట్రంలోని పల్నాడు, నర్సారావుపేట, తాడిపత్రి, తిరుపతిలో జరిగిన హింసాత్మక ఘటనల నేపథ్యంలో కౌటింగ్‌ను ఎన్నికల కమిషన్ సీరియస్‌గా తీసుకుంది. ఇందులో భాగంగానే భారీగా పోలీసు అధికారులను నియమించినట్లు తెలుస్తోంది. పోలింగ్‌తో ఈ విధ్వంసం ఆగిపోదు, ఫలితాల తర్వాత కూడా ఏపీలో అల్లర్లు జరిగే అవకాశం ఉందన్న ఇంటెలిజెన్స్ సమాచారంతో ఇప్పటికే అదనపు బలగాలను సమస్యాత్మక ప్రాంతాలలో మోహరించిన విషయం తెలిసిందే.

### ఆర్వోల్లో భయం



కౌంటింగ్ రోజు అధికార వైసీపీ నేతల అరాచకాన్ని తట్టుకోలేమనే భయంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల, ముఖ్యంగా రాయలసీమ జిల్లాలను చెందిన రిటర్నింగ్ అధికారులు విధులు నిర్వర్తించలేమంటూ ఎన్నికల సంఘానికి మొర పెట్టుకుంటున్నారు. ఇప్పటికే తాడిపత్రి ఆర్వో ఆరోగ్యం బాగోలేదంటూ సెలవు పెట్టి వెళ్లిపోయారు. జగన్‌రెడ్డి, ఆయన పార్టీ నేతల నేరపూరిత మనస్తత్వం, కౌంటింగ్‌లో ఫలితాలు వ్యతిరేకంగా వస్తే వాళ్లు ఏ విధంగా స్పందిస్తారో పూర్తిగా అవగాహన ఉండబట్టే ఆర్వోలు భయంతో వణికిపోతున్నారు. కౌంటింగ్ సమయంలో అనేక వివాదాలు తలెత్తే అవకాశం ఉంది. వాటిని తట్టుకోవడం కష్టమని ఎక్కువ మంది ఆర్వోలు భావిస్తున్నారు.తమకు సెలవు ఇప్పించాలని, సీనియర్ అధికారులకు ఆర్వో బాధ్యతలు ఇవ్వాలని కోరుతూ కనీసం ఇరవై మంది ఆర్వోలు సీఈవో ముఖేష్ కుమార్ మీనాకు విజ్ఞప్తి చేసుకున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో గొడవలు జరిగే అవకాశం ఉన్న ప్రతి చోటా ప్రత్యేక బలగాలను మోహరించారు. ఫలితాలు వచ్చిన రెండు వారాల వరకూ భద్రత ఉంటుందని చెబుతున్నారు. ఇప్పుడు అదనంగా జిల్లాలకు ప్రత్యేక అధికారులను కూడా నియమించారు.

### కౌంటింగ్‌లో హింసకు వైసీపీ కుట్ర

పోలింగ్ రోజున పోటెత్తిన ఓటర్లను చూసి మంత్రులు, వైసీపీ నేతలు ఆందోళనతో గగ్గోలుపెట్టారు. ఈసారి టీడీపీ కూటమి గెలువబోతోందని వారికీ అర్థమైనట్లే ఉంది. దీంతో పోలింగ్‌ను అడ్డుకునేందుకు పలు జిల్లాలలో అల్లర్లు, విధ్వంసానికి పాల్పడ్డారు. తిరిగి టీడీపీని, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని, పోలీసులనే నిందించారు. ఆ సమయంలోనే సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి మీడియా ముందుకు వచ్చి కౌంటింగ్‌లో కూడా టీడీపీ ఏదో అక్రమాలకు పాల్పడబోతోందని అనుమానం వ్యక్తం చేశారు. పోలింగ్ రోజు వైసీపీ నేతలు అల్లర్లు, విధ్వంసానికి పాల్పడితే, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంని ధ్వంసం చేస్తే అదీ టీడీపీ కుట్రే అని వైసీపీ వాదించింది. అదే విధంగా కౌంటింగ్ రోజున వైసీపీ వాళ్లే అల్లర్లకు దిగి టీడీపీపై నిందలు వేసే అవకాశం కూడా లేకపోలేదు. కౌంటింగ్‌లో కూడా గొడవలు సృష్టించి, జగన్ భక్త పోలీసు అధికారులను అడ్డం పెట్టుకుని ఫలితాలను తారుమారు చేయాలనే కుట్రలో వైసీపీ నేతలు ఉన్నట్లుగా వారి మాటలను బట్టి తెలుస్తోంది. పోలింగ్‌లో జరిగిన అవకతవకలు, గొడవలు ఇవన్నీ ఓ ఎత్తు అయితే కౌంటింగ్ ఒక్కటే ఓ ఎత్తు. కనుక కౌంటింగ్ సక్రమంగా జరిపించడానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని టీడీపీ నేతలు దేవినేని ఉమా, వర్ల రామయ్య తదితరులు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) ముఖేష్ కుమార్ మీనాకు పలుమార్లు లేఖలు ఇచ్చారు.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### మళ్లీ.. కల'కళ!

[illegible]

## సోషల్ మీడియా..

# వితండవాదన, వికృత ధోరణి!

[illegible]

నీరుకొండ ప్రసాద్

[illegible]

## చివరి మాట



హింసను రేపే పత్యాగంలోనే అధికారులను తెరెపా బదిలీ చేయించింది: బొత్స సత్యనారాయణ



[illegible]

# వెబ్‌కాస్టింగ్‌తో చంద్రబాబుకేం సంబంధం

- నిస్పృహతో నిరాధార ఆరోపణలు
- ప్రజల్లో వచ్చిన నిశబ్ద విప్లవం వైసీపీని భూస్థాపితం చేసింది
- అది తెలిసే దిక్కుతోచక నీలి పత్రిక సాక్షిలో నీచపు రాతలు
- మాచర్ల ప్రజలకు పిన్నెల్లి పీడ వదిలింది
- ధ్వజమెత్తిన టీడీపీ నేత వర్ల రామయ్య



అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర ప్రజల్లో జగన్‌రెడ్డికి వ్యతిరేకంగా వచ్చిన నిశ్శబ్ద విప్లవం ఎన్నికల్లో వైసీపీని భూస్థాపితం చేసిందని, ఆ నిరాశ, నిస్పృహలో నీలి పత్రిక సాక్షిలో తప్పుడు రాతలు రాస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వెబ్ కాస్టింగ్ బటన్ నొక్కేది చంద్రబాబే అంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆయన శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ పోలింగ్ సందర్భంగా వెబ్ కాస్టింగ్ అనేది ఎన్నికల సంఘం చేతిలో ఉంటుందని తెలిసినా టీడీపీ అధినేత చంద్రబాబు నియంత్రణలోనే మొత్తం జరిగిందని అవినీతి పత్రిక సాక్షిలో అసత్య కథనాలతో దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వెబ్ కాస్టింగ్ ఎలక్షన్ కమిషన్ పరిధిలో ఉంటుంది. దాన్ని పర్యవేక్షించే అధికారులు మీరు నియమించిన వారే కదా? రాష్ట్ర ప్రభుత్వ యంత్రాగాన్ని అంతా తామై నడిపిస్తున్న సీఎస్ జవహర్‌రెడ్డి, ఐపీఎస్ అధికారులు పీఎస్ఆర్ అంజనేయులు, రాజేంద్రనాథ్‌రెడ్డి, కొల్లి రఘురామిరెడ్డి.. జగన్‌రెడ్డి మనుషులే కదా. వెబ్ కాస్టింగ్‌ను చంద్రబాబు హైజాక్ చేసి బటన్‌లు నొక్కుతుంటే మీ వాళ్లు ఊరుకుంటారా? బుద్ధిలేకుండా చంద్రబాబు కంట్రోల్ చేస్తున్నాడంటూ ఎలా ప్రచారం చేస్తారు. సజ్జల రామకృష్ణారెడ్డి అవగాహన లేకుండా అబద్ధాలు చెబుతున్నాడు. ఇక మంత్రి బొత్స సత్యనారాయణ ఏం చెబుతాడో ఆయనకే తెలియదు. సాక్షి మోసపు పత్రిక, చెత్త పత్రిక, అబద్ధాలు రాసే పత్రిక. ప్రజలెవరూ ఆ పత్రికను నమ్మటం లేదు. ఎన్నికల రోజు మొత్తం చంద్రబాబు వార్ రూమ్‌లో కూర్చొని పార్టీ నేతలతో సమన్వయం చేసుకుంటూ పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. వాస్తవం ఇలా ఉంటే..జగన్‌రెడ్డి అవినీతి పత్రిక సాక్షిలో మాత్రం వెబ్‌కాస్టింగ్‌ను చంద్రబాబు కంట్రోల్ చేశారంటూ అసత్య కథనాలు వండి వారుస్తున్నారని వర్ల తప్పుబట్టారు.

### మాచర్ల ప్రజలకు స్వేచ్ఛ..

పోలింగ్ బూత్‌లో ఈవీఎం పగలగొట్టి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేసిన విధ్వంసం తాలూకు వీడియోలు ప్రపంచమంతా చూసినా సజ్జలకు మాత్రం తెలియదట. ధ్వంసం చేసిన ఈవీఎం బాక్సులో ఉన్న వీవీ ప్యాట్ స్లిప్పుల్లో టీడీపీకి మెజార్టీ ఉండటంతో ఓటమి ఖాయమని తెలిసిన పిన్నెల్లి ఇష్టారీతిన టీడీపీ నేతలపై దాడులు చేసుకుంటూ పోయాడు. టీడీపీ నేతలపై దాడిచేసిన పిన్నెల్లిని దగ్గరుండి పోలీసులు కారెక్కించి పంపడం సిగ్గుచేటు. ఇప్పుడేమయింది. పోలీసుల పేరు చెబితే నేడు పిన్నెల్లి వణికిపోతున్నారు. పిన్నెల్లి సోదరులు పరారీలో ఉండటంతో ఇప్పుడు మాచర్ల ప్రజలు స్వేచ్ఛగా తిరుగుతున్నారు. ఇప్పటి వరకు ఏ పోలీసులయితే పిన్నెల్లికి సలాం కొట్టారో.. నేడు ఆ పోలీసులే పిన్నెల్లిని బాదటానికి సిద్ధంగా ఉన్నారు. మాచర్లలో ఉన్న పోలీసులయితే పిన్నెల్లి అయితే మాకేంటి తోలు వలుస్తామంటున్నారు. పోలీసులు చిత్త శుద్ధితో విచారణ జరిపి ప్రతి కేసులోనూ పిన్నెల్లిని ఏ1గా చేర్చాలి. మాచర్లలో ఏ అధికారి నియామకం కావాలన్న పిన్నెల్లి కాళ్లు పట్టుకోవాలా? ఈరోజు పిన్నెల్లి మాచర్ల వెళ్లగలడా..? పిన్నెల్లి బహిష్కరణ ఆయన లాంటి వాళ్లందరికి ఒక గుణపాఠం కావాలి.

### వైసీపీని ప్రజలు తిరస్కరించారు.

వైసీపీ నేతలను ప్రజలు తిరస్కరించారు. ఆ విషయం అర్థమై వైసీపీ నేతలు చాలా మంది అజ్ఞాతంలోకి వెళ్లారు. ఓడిపోతున్నామని తెలిసే అనిల్ కుమార్ యాదవ్, కోడిగుడ్డు మంత్రి, పేర్ని నాని లాంటి నాయకుల నోర్లు మూతపడ్డాయి. 144 సీట్లు వస్తాయని జగన్ ఇంకా మోసం చేస్తున్నాడు. కౌంటింగ్ ఏజెంట్లుగా ఉండటానికి వైసీపీ నేతలు భయపడుతున్నారు. టీడీపీ భారీ మెజార్టీతో గెలవడం ఖాయం. రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి కావాలి. స్వేచ్ఛ కావాలి. వైసీపీ పాలనలో ప్రజలకు స్వేచ్ఛ లేదు. జగన్ రెడ్డి లండన్‌లో బంగ్లా కొన్నాడని, అతను అక్కడే ఉంటాడని వార్తలు వస్తున్నాయి. అది ఆయన సొంత విషయం. మాకనవసరం. మా నాయకుడు చంద్రబాబు మాత్రం ఈ నెల 27 రాత్రి తిరిగి వస్తున్నారు. ఏదైమైనా రాజ్యాంగమే సుప్రీం. రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలని ఎన్నిసార్లు చెప్పినా జగన్ రెడ్డి పట్టించుకోలేదు. అందుకే జనం ఆయనను, ఆయన పార్టీని భూస్థాపితం చేసేలా తీర్పు ఇచ్చారని వర్ల అన్నారు.

## సీఐపై హత్యాయత్నం కేసులో పిన్నెల్లిని ఎందుకు అరెస్టు చేయట్లేదు: జీవీ

వినుకొండ: కారంపూడి సీఐపై హత్యాయత్నం కేసులో పిన్నెల్లిని ఎందుకు అరెస్టు చేయట్లేదని పోలీసుల తీరుపై టీడీపీ నాయకుడు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసునే చంపబోయిన వ్యక్తి ముందు ఎందుకు సాగిలబడుతున్నారని ప్రశ్నించారు. పిన్నెల్లికి హైకోర్టు రక్షణ కల్పించింది.. ఈవీఎం ధ్వంసం కేసులో మాత్రమేనన్నారు. విధుల్లోని సీఐని కొట్టి గాయపరిచినా అరెస్టు చేసేందుకు ఎందుకంత భయమన్నారు. రాష్ట్రమంతా తప్పుబడుతున్నా పోలీసుల్లో కనీస చలనం లేదని విమర్శించారు. పోలీసులు వైసీపీ ప్రభుభక్తిని పక్కన పెట్టకపోతే కౌంటింగ్ రోజు భద్రత బాధ్యతలు ఎవరు చూస్తారని ప్రశ్నించారు.



## మలేసియా మాస్టర్స్ ఫైనల్లో పీవీ సింధు

భారత బ్యాడ్మింటన్ ఆశాకిరణం పీవీ సింధు మలేసియా మాస్టర్స్ టోర్నీలో ఫైనల్లోకి దూసుకెళ్లింది. కౌలాలంపూర్‌లో శనివారం జరిగిన సెమీఫైనల్ పోరులో సింధు థాయ్‌లాండ్ షట్లర్ బుసానన్ పై విజయం సాధించింది. మూడు గేముల పాటు సాగిన ఈ పోరులో సింధు 13-21, 21-16, 21-12 తేడాతో నెగ్గింది. తొలి గేమును ప్రత్యర్థికి చేజార్చుకున్న సింధు... ఆ తర్వాత వరుసగా రెండు గేములు కైవసం చేసుకుని విజేతగా నిలిచింది. ఈ మ్యాచ్ దాదాపు 88 నిమిషాల పాటు సాగింది. ఆదివారం నాడు జరిగే ఫైనల్లో సింధు చైనాకు చెందిన వాంగ్ ఝి యాతో తలపడను



గేమింగ్ జోన్‌లో అగ్ని ప్రమాదం

## 12 మంది చిన్నారులు సహా 24 మంది మృతి

రాజ్‌కోట్: గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. స్థానిక టీఆర్‌పీ గేమ్ జోన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 24మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 12 మంది చిన్నారులు ఉన్నట్లు సమాచారం. ఇంకా పలువురు మంటల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపడుతున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముంది. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ స్పందించారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాజ్‌కోట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులంతా తక్షణమే ఘటనా స్థలికి చేరుకొని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం ఎక్స్‌లో పోస్టు చేశారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపిన తర్వాత ప్రమాదానికి గల కారణాలు వెల్లడిస్తామని రాజ్‌కోట్ పోలీస్ కమిషనర్ రాజు భార్గవ్ తెలిపారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయన్నారు.





## ఏపీలో కూటమిదే అధికారం

*15కిపైగా ఎంపీ సీట్లు ఖాయం*

*ప్రముఖ ఎన్నికల విశ్లేషకుడు యోగేంద్ర యాదవ్*

అమరావతి, చైతన్యరథం: ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమిదే విజయమని ప్రముఖ ఎన్నికల విశ్లేషకులు యోగేంద్ర యాదవ్ తెలిపారు. ఒక జాతీయ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలో ఎన్డీయే కూటమి పుంజుకుంటుందని, అందులోనూ ఏపీలోనే ఎక్కువ సీట్లు గెలుచుకుంటుందని చెప్పారు.

అందుకు కారణం తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఓటింగ్ జరిగిందని చెప్పారు. ఈ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి 15 నుండి 20 వరకు ఎంపీ సీట్లు గెలుచుకోగలదని చెప్పారు. అసెంబ్లీకి కూడా 110 స్థానాలకు పైగా ఎన్డీయే కూటమి వస్తాయని యోగేంద్ర యాదవ్ తెలిపారు.



చైతన్యరథం

# అయినవారికి ఐఏఎస్ కట్టబెట్టేందుకు ఆరాటం

## సీఎస్ జవహర్‌రెడ్డిపై మండిపడ్డ దేవినేని

- జగన్‌రెడ్డి కనుసన్నల్లో అడ్డగోలుగా 'కన్‌ఫర్మ్‌డ్' జాబితా
- ఈ ప్రతిపాదనలు ఎన్నికల కోడ్‌కు విరుద్ధం
- ఫలితాల తర్వాత చేపట్టాలని సీఈసీని, సంబంధిత అధికారులను కోరిన చంద్రబాబు
- విశాఖలో అసైన్డ్ భూములు కొట్టేసేందుకు సీఎస్ ప్లాన్

అమరావతి(చైతన్యరథం): అర్హత ఉన్న అధికారులకు అన్యాయం చేసి సొంతమనుషులకు ఐఏఎస్ పదవులను కట్టబెట్టేందుకు జగన్ రెడ్డి కనుసన్నల్లో సీఎస్ జవహర్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జవహర్ రెడ్డి సీఎస్‌గా ఉంటే రాష్ట్రంలో ఎన్నికల కౌంటింగ్ సజావుగా జరగదన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చేలోపు విశాఖ పరిసరాల్లో వేల కోట్ల రూపాయల విలువ చేసే పేదల భూములను కొట్టేసేందుకు సీఎస్, వైసీపీ నేతలు ప్లాన్ చేస్తున్నారన్నారు. అందుకే భోగాపురం ఎయిర్ పోర్టు పరిశీలన పేరుతో ఇటీవల జవహర్ రెడ్డి అక్కడికి వెళ్లారని ఆరోపించారు.

రాష్ట్ర క్యాడర్ అధికారులకు ఐఏఎస్ కన్ఫర్మేషన్ ఇచ్చే నోటిఫికేషన్ వివరాలు ఎవరికి తెలియకుండా జవహర్ రెడ్డి జాగ్రత్త పడ్డారు. నోటిఫికేషన్ కు 45 రోజుల నుండి 60 రోజుల వరకు సమయం ఇవ్వాలి. అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకునేలా చూడాలి. వారి పనితీరు ఎలాఉంది, కేసులేమైనా ఉన్నాయా.. ఇలాంటి విషయాలపై క్షుణ్ణంగా విచారించాలి. ఇదంతా లేకుండా.. అడ్డగోలుగా చేస్తున్నారంటూ మీడియా ఘోషిస్తుంటే సీఎస్ ఎందుకు స్పందించడంలేదు. ఐఏఎస్ కన్ఫర్మేషన్ నోటిఫికేషన్‌పై గోప్యత ఎందుకు? గడవు ఎందుకు తక్కువ పెట్టారు? ఆగమేఘాల మీద జాబితా ఎందుకు తయారు చేశారు? పాతజాబితాలో ఉన్న పేర్లు మళ్లీ ఎందుకు పెట్టారు? ఎన్నికల కోడ్ ముందు ఈ నియామకాలు ఎందుకో రాష్ట్ర ప్రజలకు సీఎస్ సమాధానం చెప్పాలి. అస్మదీయులకోసం ఇంత అడ్డగోలుగా ప్రతిపాదనలు పంపాలా? జగన్ పై స్వామి భక్తితో సీఎస్ ఇదంతా చేస్తున్నాడు. ఎన్నికల సంఘం దీనిపై చర్యలు తీసుకోవాలి. హడావుడిగా ఐఏఎస్ కన్ఫర్మేషన్‌పై టీడీపీ అధినేత చంద్రబాబు.. సీఈసీ తోపాటు, కేంద్రప్రభుత్వంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రెనింగ్‌కు, ఎలక్షన్ కమిషన్‌లో ఆంధ్రప్రదేశ్ విధులు చూస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్ కు , యూపీఎస్సీ కమిషన్ చైర్మన్‌కు అన్ని వివరాలతో లేఖలు రాశారు. కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు ఐఏఎస్ కన్ఫర్మేషన్ ప్రక్రియ వాయిదా వేయాలని ఆ లేఖల్లో చంద్రబాబు కోరారు. రూపొందించిన జాబితా పారదర్శంగా లేదని, ఈ పదోన్నతుల అంశాన్ని జూన్ 7 తరువాత చేపట్టాలని చంద్రబాబు కోరారు. అర్హులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల అధికారులకు న్యాయం జరగాలని చంద్రబాబు లేఖ రాశారు. దీనిపై వెంటనే ఎలక్షన్ కమిషన్, యూపీఎస్సీ చైర్మన్, సంబంధిత అధికారులు స్పందించాలి. అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకునేందుకు వ్యవధి లేకుండా, సచివాలయంలో హెచ్ఓడీలకు కూడా తెలియకుండా నోటిఫికేషన్ ఇవ్వడం అంటే ఏ స్థాయిలో అధికార దుర్వినియోగం జరుగుతోందో, ఏ స్థాయిలో అస్మదీయులకోసం పనిచేస్తున్నారో, బంధువులకు పదవులను కట్టబెట్టేందుకు ఏస్థాయిలో ప్రయత్నిస్తున్నారో స్పష్టమవుతోంది. సీఎస్ పంపించిన జాబితాలో వారికి



కావాల్సిన వారే 10 మంది ఉన్నారు. వారిలో ఐదుగురు జగన్‌రెడ్డి సామాజిక వర్గం వారు, ఆయన సొంత జిల్లావారే. ఐఏఎస్ కన్ఫర్మేషన్‌కు డీడీ కేడర్‌లో ఎనిమిది సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేయాలని నిబంధన ఉంటే.. కేవలం రెండు సంవత్సరాల సర్వీసు ఉన్న గడికోట మాధురి పేరును నిబంధనలకు విరుద్ధంగా జాబితాలో మొదట పెట్టారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకునేలా, వైసీపీ మళ్లీ అధికారంలోకి రాదని తెలిసిపోయి, అస్మదీయులకు పదవులను కట్టబెట్టేందుకు యత్నిస్తున్నారని దేవినేని విమర్శించారు.

### సీఎస్ అండతోనే..

కేసు నమోదైనా, హైకోర్టు నుండి రక్షణ తీసుకుని మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చట్టాన్ని, వ్యవస్థలను అడ్డుపెట్టుకుని బయట తిరుగుతున్నాడు. ఇవాల్టికి కూడా దౌర్జన్యాలకు, దాడులు దిగుతుంటే ఈ విషయాన్ని ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత సీఎస్‌పై లేదా? ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీ నేతల తల పగలగొట్టినా సెక్టార్ అధికారి, మొబైల్ స్క్వాడ్, రిటర్నింగ్ అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదు.? పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం చేస్తుంటే కలెక్టర్, వెబ్ కాస్టింగ్ పర్యవేక్షించిన అధికారులు దానిని ముందే ఎందుకు బయట పెట్టలేదు. కింది స్థాయి ఉద్యోగులనే ఎందుకు బలిచేశారు.? ఆరోజు వీడియోలు బయట పెట్టి పిన్నెల్లిపై 307 కేసు పెట్టి జైలుకు పంపి ఉంటే.. ఇంత మంది గ్రామాలను వదిలి వెళ్లేవారు కాదు. చీఫ్ సెక్రటరీ నియమించిన అధికారుల అండతోనే మాచర్లలో పిన్నెల్లి రెచ్చిపోయాడు. కావాలనే పిన్నెల్లిని తప్పించారు. అన్ని బూత్‌ల్లోనూ టీడీపీ నేతలపై దాడులు చేశారు. ఈ దారుణాలను మా నాయకుడు లోకేష్ ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకుంటే.. బుద్ధిలేని వైసీపీ నాయకులు జోగి రమేష్, అంబటి రాంబాబు, కాసు మహేష్ రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, సజ్జల రామకృష్ణారెడ్డి మాపై చర్యలు తీసుకోవాలని కోర్టులను కోరడం సిగ్గుచేటు. మాపై బురదచల్లే కార్యక్రమం చేయడం వైసీపీ నేతల దిగజారుడుతనానికి నిదర్శనమని దేవినేని దుయ్యబట్టారు.

### పేదల భూములు కొట్టేసే కుట్ర

భోగాపురం ఎయిర్ పోర్టు పరిశీలన పేరుతో అక్కడికి వెళ్లి సీఎస్ జవహర్‌రెడ్డి ఏ దందా నడిపారు? జీవో 596 అడ్డుపెట్టుకుని 2000 ఎకరాల అసైన్‌మెంట్ భూములు కొట్టేయడానికి పథకం వేశారు. ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, విజయసాయిరెడ్డి బంధువులు, వైవీ సుబ్బారెడ్డి బంధువులు అడ్డగోలుగా పేదలకు చెందిన అసైన్‌మెంట్ భూములను కొట్టేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చేలోపు భూములను కొట్టేసేందుకు కుట్ర చేసింది వాస్తవం కాదా? మీడియాలో వచ్చిన వార్తలపై ఎందుకు స్పందించడంలేదని సీఎస్‌ను దేవినేని ప్రశ్నించారు.

# జగన్ పాలన మొత్తం అరాచకం, హింసాత్మకమే

- నేనే ప్రభుత్వం.. నేనే రాజు అనేలా ఐదేళ్ల పాలన
- దాడులు దౌర్జన్యాలతో ఎన్నికల్లో గెలవాలని కుట్ర
- జూన్ 4 తరువాత జగన్ పారిపోవడం ఖాయం
- టీడీపీ నేతలు ఎన్‌బీ, సూరా విమర్శలు



అమరావతి(చైతన్యరథం): జగన్‌రెడ్డి పాలన మొత్తం అరాచకం, హింసాత్మకంగానే సాగిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్‌బీ సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సూరా సుధాకర్ రెడ్డి విమర్శించారు. నీలం సంజీవరెడ్డి లాంటి ఉత్తమ నేతలు పుట్టిన రాయసీమను రావణ కాష్టం చేశాడని జగన్‌రెడ్డిపై మండిపడ్డారు. పోలింగ్ రోజు వచ్చిన నిశబ్ద విప్లవంతో జగన్ పార్టీని జనం పాతిపెట్టారు.. జూన్ 4 తరువాత జగన్ పారి పోవడం ఖాయమన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడారు.

### దౌర్జన్యాలతో గెలవాలని: ఎన్‌బీ సుధాకర్‌రెడ్డి

దాడులు, దౌర్జన్యాలతో ఎన్నికల్లో గెలిచేందుకు జగన్‌రెడ్డి కుట్ర పన్నాడని ఎన్‌బీ సుధాకర్‌రెడ్డి దుయ్యబట్టారు. పోలింగ్ రోజున రాష్ట్రంలో పలుచోట్ల టీడీపీ ఏజెంట్లను కిడ్నాప్ చేసి దాడి చేశారు. పట్టపగలే టీడీపీ నేతలను చంపేందుకు యత్నించారు. పులివర్తి నాని, జేసీ ప్రభాకర్‌రెడ్డితో పాటు అనేక మంది టీడీపీ నేతల పై దాడులు చేసి రక్తపాతం సృష్టించారు. టీడీపీ నేతలపై వైసీపీ మూకలు దాడులు చేస్తే.. జగన్ తాబే దారులుగా ఉన్న పోలీసులు తిరిగి టీడీపీ నేతలపైనే తప్పుడు కేసులు పెట్టారు. పులివర్తి నానిపై పట్టపగలు కత్తులు, సమ్మెటలతో దాడి చేసి చంపాలని చూడటం దారుణం. గన్‌మెన్ అప్రమత్తం కాకుంటే పులివర్తిని చంపేవారు. వాళ్లే చంపడానికి వచ్చి మళ్లీ టీడీపీ నేతలపై కేసులు పెట్టారు. దాడికి సంబంధం లేని వారిపైనా కేసులు పెట్టారు. జగన్ కనుసన్నల్లో అధి కారులు చాలా దారుణాలు చేశారు..ఇకనైనా మారాలి. మంత్రి పెద్దిరెడ్డి నియోజకవర్గం పుంగనూరులోని బూరగమందలో పోలింగ్ రోజు 8 మంది టీడీపీ ఏజెంట్లను బహిరంగంగా కిడ్నాప్ చేస్తే, ఇప్పటి వరకు కేసు పెట్టలేదు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లాబాబు, మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ఈ అరాచకాలపై ఫిర్యాదు చేసినా అక్కడి పోలీసులు పట్టించుకోలేదు. ఇది వరకు చంద్రబాబు అక్కడ పర్యటిస్తే రాళ్లతో కొట్టడమేకాక టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టి వేధించారు. జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పులివెందుల సంస్కృతిని చిత్తూరుకు తీసుకు వచ్చారు. రాష్ట్రాన్ని పులివెందులలా మార్చాలని చూశారు. తాడిపత్రిలో జేసీ దివాకర్‌రెడ్డి, జేసీ ప్రభాకర్ రెడ్డిలపై సినిమా తరహాలో దాడులు చేశారు. ఆధారాలు లేకుండా చేయాలని జేసీ ప్రభాకర్‌రెడ్డి ఇంటిపై దాడి చేసి కంప్యూటర్లు పగలకొట్టారు. పోలీసులు చేసిన బాష్ప వాయువు ప్రయోగంతో ప్రభాకర్‌రెడ్డి ఆసుపత్రి పాలయ్యారు. డీఎస్పీ చైతన్య పోలీసు అధికారి అనేది మరిచిపోయి ఒక గూండాలా, వైసీపీ తాబేదారుగా ప్రభాకర్‌రెడ్డి ఇంట్లో ఉన్న వ్యక్తులపై దారుణంగా దాడి చేశాడు. అందరూ గాఢ నిద్రలో ఉన్న సమయంలో హఠాత్తుగా దాడిచేసి చితకబాదారు. ఇంట్లోని పని మనుషుల్ని కూడా ఎత్తుకెళ్లారు. డీఎస్పీ చైతన్య లాంటి పోలీసు అధికారులు ఉన్నంత కాలం ప్రజాస్వామ్యంలో ప్రజలు బతకలేరు అతన్ని వెంటనే సస్పెండ్ చేయాలి. వైసీపీ మూకల దాడిని ఖండిస్తూ నిరసన చేపట్టిన టీడీపీ కార్యకర్తలపై, మీడియాపై పోలీసులు లాఠీచార్జి చేయడం ఆ వ్యవస్థ దిగజారుడుతనానికి నిదర్శనం. ఓడిపోవడం ఖాయమని అర్థమైన వైసీపీ మూకలు.. చంద్రగిరి, పుంగనూరు, తాడిపత్రి నియోజకవర్గాల్లో టీడీపీ కార్యకర్తలు, నాయకులపై దాడులకు పాల్పడ్డాడు. చంద్రగిరిలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన కుమారుడు మోహిత్ రెడ్డిలే దాడికి పురికొల్పారు. మోహిత్ రెడ్డి టీడీపీ నాయకులపై దాడికి ప్రోత్సహించినా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తాడిపత్రిలో వైసీపీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి.. టీడీపీ నాయకుల ఇళ్లపై దాడులకు పాల్పడినా చర్యలు లేవని తప్పుబట్టారు.

### జగన్ ఓటమి ఖాయం: సూరా

రాష్ట్ర కార్యదర్శి సూరా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల విధానాన్ని వ్యక్తిగత వ్యవహారంగా మార్చిన ఘనత జగన్ రెడ్డిదేనని విమర్శించారు. తానే ప్రభుత్వం, తానే రాజ్యం, తానే రాజు అన్నట్లు కొత్త నిర్వచనం తీసుకు వచ్చి తిరుపతి లాంటి శాంతి ప్రదేశంలో రక్తపాతం సృష్టించాడు. ఇటువంటి నీచమైన పాలనను ప్రజలు ఎప్పుడూ చూడలేదు. రాయలసీమలో ప్రజలు ప్రతిరోజు భయపడుతూ బతుకుతున్నారు. ఈ భయం నుండే ఎన్నికల రోజు నిశ్శబ్ద విప్లవం పుట్టింది. వైసీపీ అరాచక పాలనను పాతిపెట్టేలా జగన్‌ను గద్దె దించేలా జనం ఓట్లు వేశారు. ప్రజాస్వామ్యాన్ని మంటగలిపిన జగన్ రెడ్డిని ప్రజలు ఓటు అనే ఆయుధంతో తరిమి కొట్టారు. జూన్ 4 ఇది స్పష్టం అవుతుంది. జగన్ రెడ్డికి ఇక రాజకీయ సన్యాసం తథ్యమన్నారు.

# ప్రతీ కార్యకర్త...నా కుటుంబమే !

- కార్యకర్తల సంక్షేమం...నారాయణ లక్ష్యం
- కార్యకర్తల కష్టం...త్యాగం వెలకట్టలేనిది
- టీడీపీ బలం కార్యకర్తలే
- ఏటా తన కుటుంబ సంపాదనలో కార్యకర్తల సంక్షేమానికి రూ. 10 కోట్లు డిపాజిట్
- తొలి సారిగా నెల్లూరు జిల్లాలో శ్రీకారం చుట్టనున్న డాక్టర్ పొంగూరు నారాయణ

నెల్లూరు (చైతన్యరథం): సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అన్న సిద్ధాంతంతో తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం..బడుగు బలహీన వర్గాల రాజకీయ చైతన్యం కోసం అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు అన్నీ వేళలా అండగా నిలుస్తోంది కార్యకర్తలే. దేశ రాజకీయ చరిత్రలో అనేక ప్రాంతీయ పార్టీలు ఏర్పడినా అతి తక్కువ సమయంలోనే కాలగర్భంలో కలిసిపోయాయి. కానీ తెలుగుదేశం పార్టీ స్థాపించి 40 వసంతాలు దాటినా ఇప్పటికీ చెక్కు చెదరకుండా అధికారం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అనుక్షణం తెలుగు ప్రజలకు సేవలందించగలుగుతుందంటే దానికి కారణం కార్యకర్తలే. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా తట్టుకొని...ఆస్తుల్ని, ఆప్తుల్ని సైతం పోగొట్టుకొని పార్టీ కోసం కార్యకర్తలు పడుతున్న కష్టం, చేస్తోన్న త్యాగం వెలకట్టలేనిది. కార్యకర్తల కష్టం, శ్రమతోనే నేటికీ పసుపు జెండా రెపరెపలాడుతోంది. పార్టీ కోసం ప్రాణాలిచ్చే కార్యకర్తలు టీడీపీ సొంతం. అలాంటి కార్యకర్తల క్షేమం, సంక్షేమం తెలుగుదేశం పార్టీ బాధ్యత. కన్నతల్లి తన బిడ్డల్ని ఏ విధంగా ఆదరిస్తుందో... తెలుగుదేశం పార్టీ కూడా కార్యకర్తలపై అదే ప్రేమను చూపిస్తోంది.

**టీడీపీకి కార్యకర్తలే పునాదులు**

పార్టీకి కార్యకర్తలు పునాదులు వంటి వారు...ఏ స్వార్థం లేకుండా పార్టీ చేపట్టిన ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతం చేసే త్యాగ ధనులు కార్యకర్తలు. నిజమే పార్టీ జెండాను మోస్తూ...పార్టీ అజెండాను ప్రజల్లోకి తీసుకుపోయేది కూడా కార్యకర్తలే. టీడీపీ మొదటి నుంచి పటిష్టమైన కేడర్ ఉంది. 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ...పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చింది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆలోచనలతో కార్యకర్తలకు భీమా పథకాన్ని తీసుకువచ్చారు. భీమాలో చేరిన ప్రతీ క్రియాశీలక సభ్యుడు మృతి చెందితే... 2 లక్షలు రూపాయలు, శాశ్వత వైకల్యానికి రూ. 2 లక్షలు, పాక్షికంగా వికలాంగులకు 1 లక్ష, ప్రమాదవశాత్తు గాయాలు ఏర్పడితే రూ. 50వేలు వంతున వ్యక్తిగత భీమారక్షణ కార్యకర్తకు లభిస్తుంది. ఇదే కాకుండా కార్యకర్తల కుటుంబాలు ఇబ్బందుల్లో ఉంటే వారికి ఆర్థిక సాయం చేయడం, వారి పిల్లల చదువులకు దోహద పడడం, ఆడ బిడ్డల వివాహాలే కాకుండా వారి జీవనోపాధికి తోడుగా సహజ మరణాల సందర్భంలో టీడీపీ అండగా నిలుస్తోంది. ఇలా కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ఎంతో ప్రాధాన్యత ఇస్తోంది. ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో సుమారు 5 లక్షల మందికి పైగానే కార్యకర్తలు భీమా అందిస్తున్నారు.

**కార్యకర్తలకు అండగా నారాయణ కుటుంబం**

నెల్లూరు సిటీ నుంచి టీడీపీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ పోటీ చేశారు. ఈనెల 13వతేదీన పోలింగ్ ముగియడంతో పార్టీ నేతలు, కార్యకర్తలతో పోలింగ్ సరళిపై చర్చించారు. తనతోపాటు రాత్రింబవళ్లు శ్రమించి పార్టీ కేడర్‌ను ఆదుకోవాలి నిజమే ఎలా...ఆలోచన నుంచి పుట్టిందే టీడీపీ కార్యకర్తల సంక్షేమ నిధి. నారాయణ సతీమణి రమాదేవి, కుమార్తెలు సింధూర, షరణీలతో ఆయన మాట్లాడారు. ఏటా తన కుటుంబ సంపాదనలో పది కోట్ల రూపాయలను కార్యకర్తల సంక్షేమనిధికి డిపాజిట్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ పది కోట్ల రూపాయలు పూర్తిగా కార్యకర్తల సంక్షేమానికే ఖర్చు చేస్తారు. ముందుగా కార్యకర్తలకు గుర్తింపు కార్డులు అందిస్తారు. కార్యకర్తల కుటుంబాల్లో ఏదైన ఆర్థిక ఇబ్బంది ఏర్పడితే... ఆ మేరకు సంక్షేమ నిధి నుంచి వారికి సాయం చేస్తారు. ఇదే కాకుండా కార్యకర్తల పిల్లల చదువులు, పెళ్లిలకు ఆర్థిక సాయం అందించాలని ఆలోచన చేస్తున్నారు. పార్టీ కష్ట కాలంలో వెన్నంట నడిచిన వారు, ఈ ఎన్నికల్లో శ్రమించిన వారికి ప్రాధాన్యత ఇస్తారు. ఇలా ప్రతీ



ఏటా కార్యకర్తల సంక్షేమానికి రూ. 10 కోట్లను డాక్టర్ పొంగూరు నారాయణ ఖర్చు పెట్టనున్నారు.

**నారాయణ నిర్ణయం...పార్టీ కేడర్‌లో సంబరం**

ఒక ఆలోచన ఎందరో కార్యకర్తలకు భరోసాను ఇస్తోంది. గతంలో జరిగిన పార్టీ సమావేశాల్లో...కార్యకర్తలకు సరైన గుర్తింపు లేదన్న మాటలు వినిపించేవి. తమను ఎవరూ పట్టించుకోవడం లేదన్న ఆవేదన కార్యకర్తల నుంచి వ్యక్తమయ్యేది. జిల్లాలో తొలి సారిగా డాక్టర్ పొంగూరు నారాయణ కార్యకర్తల కోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధిని తీసుకువస్తున్నారు. దీనిని పటిష్టంగా అమలు చేసి మంచి ఫలితాలు వస్తే పార్టీ పరంగా మరి కొన్ని నియోజకవర్గాల్లో కూడా ఇదే విధానాన్ని ప్రవేశ పెట్టనున్నారు. ఎన్నాళ్లకు ఎన్నాళ్లు పార్టీ కార్యకర్తలకు ఒక భరోసా దొరుకుతుందన్న సంబరం పార్టీ కేడర్‌లో కనిపిస్తోంది. పునాదులు వంటి కార్యకర్తలను ఆదుకునేందుకు మరి కొంత మంది నేతలు ముందుకు రావాలని పలువురు కోరుతున్నారు.

# వైసీపీ గెలుస్తుందని సొంత పార్టీ నాయకులకే నమ్మకం లేదు

- వైసీపీ రౌడీరాజ్యంపై సాక్ష్యాల్లేకుండా చేయాలనే సీసీ కెమెరాలపై కుట్రలు : ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, విజయసాయిరెడ్డి లాంటి ఏ1, ఏ2లు ఎంతగా హడావుడి చేస్తున్నా రాష్ట్రంలో వైసీపీ మళ్లీ గెలుస్తుందన్న నమ్మకం వాళ్ల సొంత పార్టీ నాయకులకే లేదని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు. పోలింగ్ అయిన తర్వాతి రోజు నుంచి పలువురు వైసీపీ అభ్యర్థులే ఆచూకీ లేకుండా పోవడం అందుకు సాక్ష్యం అన్నారు. గ్రామాల్లో, తెలిసిన వారిలో పార్టీ గెలుస్తుందన్న మాటను చెప్పుకోలేక, ఓడిపోతున్నామని ఒప్పుకోలేకే వాళ్లంతా ముఖం చాటేస్తున్నారని, జూన్-4 తర్వాత వాళ్లలో చాలామంది స్థానికంగా అందుబాటులో కూడా ఉండకపోవచ్చన్నారు ప్రత్తిపాటి పుల్లారావు. శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ మేరకు వైసీపీ నేతలందరికీ చురకలు వేశారు. ఎన్నికల షెడ్యూల్‌కు ముందు నుంచి ప్రస్తుతం కొనసాగుతున్న పోలింగ్ అనంతర సర్వేల వరకు అన్నీ కూటమికే అనుకూలంగా ఉన్నాయని. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమనీ ఈ సందర్భంగా స్పష్టం చేశారాయన. మొదట్లో అటా ఇటా అని డౌట్లు ఉన్న వారికి కూడా పోలింగ్ రోజున పూర్తి స్పష్టత వచ్చిందని, రికార్డు స్థాయి ఓటింగ్ కూటమికి అఖండ విజయం కట్టబెట్టబోతోందని ధీమా వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. అది ముందే గ్రహించే వైసీపీ ఓటింగ్ శాతాన్ని తగ్గించేందుకు కుట్రలు పన్ని, హింసను రెచ్చగొట్టినా ప్రజాచైతన్యం ముందు తలవంచక తప్పలేదన్నారు. అదే ఓటమి నైరాశ్యంలో కౌంటింగ్ రోజు వైసీపీ మళ్లీ హింసకు పాల్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ కుట్రలో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ ఠాణాల్లో సీసీ నిఘా కెమెరాలు పనిచేయకుండా చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. ప్రణాళిక ప్రకారం బిల్లులు చెల్లించకుండా వందల పోలీస్‌స్టేషన్లలో సీసీ కెమెరాలు కట్ చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన మాచర్ల ఘటన నిఘా కెమెరాల పాత్ర ఏమిటో స్పష్టం తెలియజేసినా అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గి పోలీస్ స్టేషన్లలో కెమెరాలనే పనిచేయకుండా చేయడం దారుణమన్నారు ప్రత్తిపాటి.

ఈ విషయంలో తక్షణమే ఎన్నికల సంఘం జోక్యం చేసు కోవాలని, కౌంటింగ్, అనంతర పరిణామాలు ముగిసే వరకు కూడా ఎక్కడా సీసీ కెమెరాలు ఆగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారాయన. వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా జూన్-4న వారి ఓటమిని, చంద్రబాబు ముఖ్యమంత్రి కాకుండా మాత్రం ఎవరూ అడ్డుకోలేరని పుల్లారావు స్పష్టం చేశారు.

# సీఎస్ జవహర్ రెడ్డిని విధుల నుంచి తొలగించాలి

- డిమాండ్ చేసిన గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్





గుంటూరు (చైతన్యరథం) : అధికారపార్టీ నేతల ఆకాంక్షలకు అనుగుణంగా ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డి పనిచేస్తున్నారని, ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో సీఎస్‌ను పూర్తిగా పక్కనబెట్టాలని... వెంటనే ఆయనను విధుల నుంచి తొలగించాలని గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఎన్నికల అనంతరం రాష్ట్రంలో చోటుచేసుకున్న అల్లర్ల వెనుక అధికారపార్టీ నేతలతో పాటు ఏపీ సీఎస్ హస్తం కూడా ఉందని ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా సీఎస్ జవహర్ రెడ్డిని తొలగించాలన్నారు. ఈ మేరకు గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... పోలింగ్ తర్వాత ఓటమి భయంతోనే వైసీపీ మూకలు రాష్ట్రవ్యాప్తంగా అల్లర్లకు పాల్పడుతోందని, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను సజావుగా జరిగేందుకు వీలు లేకుండా కుట్రకు తెరతీస్తున్నారని అన్నారు. ఎన్నికల వేళ మాచర్ల నియోజకవర్గ అధికార పార్టీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలింగ్ బూత్ లోకి అక్రమంగా చొరబడి ఈవీఎంలను బద్ధలు కొట్టడంతో పాటు టీడీపీ ఏజెంట్ పై దాడికి చేశారని, ఈవీఎంను ధ్వంసం చేసినంత మాత్రాన ప్రజాభిప్రాయాన్ని మార్చలేరని అన్నారు. ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనలో పిన్నెల్లి త్వరలోనే జైలుకు పోవడం ఖాయమన్నారు. చిత్తూరులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డి సైతం ఇదే తీరులో అరాచకాలకు పాల్పడుతున్నారని, టీడీపీ నేత పులివర్తి నానిపై దాడి చేయించారని అన్నారు. విశాక వేదికగా జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారని వైసీపీ నేతలు చెబుతున్నారని, ఇంతకంటే హాస్యాస్పదం మరొకటి ఉంటుందా? వైజాగ్ పిచ్చి ఆస్పత్రిలో ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడం ఖాయమని తెనాలి శ్రావణ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి దామచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ... జూన్ 4వ తేదిన ఎన్డీయే కూటమి ప్రభంజనం సృష్టించ బోతుందని, ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

వైసీపీ నేతలు, కార్యకర్తలు ఓటమి భయంతో పోలింగ్ రోజున అనేక ప్రాంతాల్లో విచ్చలవిడిగా దాడులకు పాల్పడ్డారని, ఈ వ్యవహారంలో పోలీసులు చేష్టలుడిగి చూసిందన్నారు. జూన్ 4వ తేదిన ఎటువంటి అల్లర్లు జరగకుండా కౌంటింగ్ ప్రక్రియన సజావుగా చేపట్టాల్సిన బాధ్యత సీఎస్ పై ఉందని అన్నారు. ఈ సమావేశంలో కంచర్ల శివరామయ్య, నాయుడు ఓంకార్, బొబ్బిలి రామారావు, పప్పుల దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# నాదెండ్ల బ్రహ్మం వేగంగా కోలుకోవాలి

- ఆకాంక్షించిన టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

**గుంటూరు (చైతన్యరథం):** గత నెల ఏప్రిల్ 20న ఎన్నికల ప్రచారం ముగించుకుని అమరావతి తిరిగి వస్తూ దర్శి వద్ద రోడ్డు ప్రమాదానికి గురై చికిత్సానంతరం విశ్రాంతి తీసుకుంటున్న తెలుగుదేశంపార్టీ కార్యనిర్వాహణ కార్యదర్శి, దర్శి నియోజకవర్గ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మంను పార్టీ సీనియర్ నాయకులు పొన్నూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పరామర్శించి ప్రమాదం జరిగిన తీరు అడిగి తెలుసుకున్నారు. ఇంతటి ఘోర ప్రమాదంలో ప్రాణాలతో బయటపడడం దేవుడి దయ అని, దేవుడిచ్చిన ఈ పునర్జన్మతో అధినేత చంద్రబాబు కోసం, యువనాయకుడు నారా లోకేష్ కోసం, తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం పాటుపడతానని బ్రహ్మం అన్నారు.



పార్టీయే ప్రాణంగా భావించే మీ లాంటి యువకులే పార్టీకి కొండంత అండ అని నాదెండ్ల బ్రహ్మం త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ధూళిపాళ్ల నరేంద్ర ఆకాంక్షించారు.

# 6వ దశలో 59 శాతం పోలింగ్

- బెంగాల్లో అత్యధికంగా 78 శాతం
- అనంతనాగ్‌లో రికార్డు స్థాయిలో 51 శాతం
- రాష్ట్రపతి సహా ఓటు వేసిన పలువురు ప్రముఖులు




**ఢిల్లీ:** వేడి గాలులు ఉధృతంగా వీచినప్పటికీ ప్రజలు బయటకొచ్చి ఓటు వేశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా శనివారం ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 58 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. కడపటి వార్తలు అందేసరికి దాదాపు 59 శాతం పోలింగ్ నమోదైంది. పశ్చిమబెంగాల్లో అత్యధికంగా 78 శాతం ఓటింగ్ జరిగింది. బీహార్‌లో అత్యల్పంగా 53.12 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 54.03 శాతం పోలింగ్ జరిగింది. ఇక ఒకే ఫేజ్‌లోని ఢిల్లీలోని ఏడు సీట్లకు పోలింగ్ జరగ్గా 54.37 శాతం ఓటింగ్ నమోదైంది. అదే హర్యానాలో 58.24 శాతం, ఒడిస్సాలో 59.92 శాతం, జార్ఖండ్‌లో 62.66 శాతం ఓటింగ్ జరిగింది. జమ్ము కశ్మీర్‌లోని అనంతనాగ్-రాజౌరి నియోజకవర్గంలో తీవ్రవాదం పెచ్చరిల్లిన 1989 తర్వాత అత్యధికంగా 51 శాతం ఓటింగ్ నమోదైంది.

**ఓటు వేసిన ప్రముఖులు**

దేశ రాజధాని ఢిల్లీలోని ఓ పోలింగ్ కేంద్రంలో దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ఆయన సతీమణి సుదేశ్ క్యూలైన్‌లో నిల్చుని ఓటు వేశారు. కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైన వెంటనే ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసిన తొలి పురుషుడు ఈయనే కావడంతో అధికారులు సర్టిఫికేట్ ఇచ్చారు. ఆ విషయాన్ని ఆయన ఎక్స్‌లో పంచుకుంటూ తన సర్టిఫికెట్ చూపించారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ కుమార్తె మిరయా, కుమారుడు రేహాన్ వాద్రా క్యూలైన్‌లో నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తొలి గంటల్లో ఓటేశారు. తూర్పు ఢిల్లీ ఎంపీ, మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్, భాజపా లోక్‌సభ అభ్యర్థి బన్సూరీ స్వరాజ్, ఆమె తండ్రి కౌశల్ స్వరాజ్, కేంద్రమంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ దంపతులు, పారిశ్రామికవేత్త నవీన్ జిందాల్ కుటుంబం, ఢిల్లీ మంత్రులు సౌరభ్ భరద్వాజ్, అతిశీ, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్, హరియాణా సీఎం నాయబ్ సింగ్ సైనీ, మాజీ సీఈసీ సుశీల్ చంద్ర తదితరులు తొలి గంటల్లో ఓటేశారు.

**చెదురుమదురు ఘటన మినహా పోలింగ్ ప్రశాంతం**

పోలింగ్ సందర్భంగా పశ్చిమబెంగాల్‌లో చెదురుమదురు హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్-రాజౌరీ స్థానం నుంచి పోటీ చేస్తున్న పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ... తన పార్టీ కార్యకర్తలను, పోలింగ్ ఏజెంట్లను నిర్బంధించారని ఆరోపిస్తూ ఆందోళన చేశారు. పూంచ్ జిల్లాలో ఇరుపార్టీల మద్దతుదారుల మధ్య జరిగిన ఘర్షణల్లో ఆరుగురు గాయపడ్డారు. దేశంలో మొత్తం 548 లోక్‌సభ నియోజకవర్గాలు ఉండగా... ఆరో దశతో కలిపి ఇప్పటివరకు 488 సీట్లకు పోలింగ్ పూర్తయ్యింది. జూన్ 1న చివరిదైన ఏడో దశతో పోలింగ్ ప్రక్రియకు తెరపడనుంది. జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## ముందు మీ దేశం సంగతి చూసుకోండి

**- కాంగ్రెస్ ఎంపీకి కేజ్రీవాల్ చురక**



**ఢిల్లీ:** భారతదేశ సార్వత్రిక ఎన్నికలు, దేశ అంతర్గత వ్యవహారాల్లో తలదూర్చిన పాకిస్థాన్ ఎంపీకి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. మా వ్యవహారాల్లో తల దూర్చకుండా... మీ దేశం సంగతి మీరు చూసుకోండి అంటూ ఘాటుగా బదులిచ్చారు. మీ మద్దతు ఏం అక్కర్లేదంటూ హితవు పలికారు. సార్వత్రిక ఎన్నికల ఆరోవిడతలో భాగంగా అరవింద్ కేజ్రీవాల్, తన కుటుంబసభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం సంబంధిత చిత్రాన్ని తన అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఈ పోస్టును పాకిస్థాన్ మాజీ మంత్రి, ఎంపీ చౌధరి ఫహద్ హుస్సేన్ రీపోస్ట్ చేస్తూ... ద్వేషం, అతివాద భావజాలంపై శాంతి, సామరస్యం విజయం సాధించాలని కామెంట్ పెట్టారు. దానికి ఇండియా ఎలక్షన్స్ అనే హ్యాష్ ట్యాగ్ జత చేశారు. ఇదీ చదవండి: ఈవీఎంలకు 'భాజపా ట్యాగ్... స్పందించిన ఈసీ దీనిపై అరవింద్ కేజ్రీవాల్ వెంటనే స్పందించారు. "చౌధరి సాహిబ్. మా దేశ సమస్యలను నేను, నా దేశ ప్రజలు పరిష్కరించుకోగలం. ఈ విషయంలో మీ సలహాలేం మాకు అక్కర్లేదు. అసలే మీ దేశం పరిస్థితి అంతంతమాత్రంగా ఉంది. ముందు దాని సంగతి చూడండి. భారత్‌లో ఎన్నికలు అనేవి మా అంతర్గత వ్యవహారం. ప్రపంచం పైకి ఉగ్రవాదాన్ని ఎగదోసే మీలాంటి వారి జోక్యాన్ని 'మా దేశం ఏమాత్రం సహించదు" అంటూ అరవింద్ కేజ్రీవాల్ పోస్ట్ చేశారు. లోక్‌సభ ఎన్నికల ఆరో విడతలో భాగంగా ఢిల్లీలోని మొత్తం 7 స్థానాలకు శనివారం పోలింగ్ జరుగుతోంది. పొత్తులో భాగంగా ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) 4, కాంగ్రెస్ 3 సీట్లలో అభ్యర్థులను బరిలో దింపాయి. ఢిల్లీ సహా ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 58 లోక్‌సభ స్థానాలకు నేడు ఓటింగ్ జరుగుతోంది. తొలి గంటల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సహా పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఈవీఎంలకు బీజేపీ ట్యాగ్‌లు

**- పశ్చిమ బెంగాల్లో కలకలం**



**కోల్‌కతా:** సార్వత్రిక ఎన్నికల ఆరో విడత పోలింగ్ వేళ ఈవీఎంలకు 'బాజపా ట్యాగ్' లు పశ్చిమ బెంగాల్‌లో కలకలం సృష్టించాయి. బాంకురా జిల్లాలోని కొన్ని ఓటింగ్ యంత్రాలపై భాజపా అని రాసి ఉందని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. దీనికి కేంద్ర ఎన్నికల సంఘం స్పందిస్తూ ట్యాగ్‌లపై స్పష్టతనిచ్చింది. "ఈవీఎంలను ట్యాంపర్ చేసి భాజపా ఓట్ల రిగ్గింగ్‌కు ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పలుమార్లు చెప్పారు. ఈ రోజు అది బయటపడింది. బాంకురా జిల్లాలోని రఘునాథ్‌పూర్‌లో 5 ఈవీఎంలకు భాజపా ట్యాగ్‌లు కన్పించాయి. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం తక్షణమే చర్యలు తీసుకోవాలి" అని తృణమూల్ కాంగ్రెస్ 'ఎక్స్'లో ఆరోపించింది. ఈ పోస్టుకు ట్యాగ్‌ల ఫొటోలను జత చేసింది. దీనికి బెంగాల్ ఎన్నికల సంఘం స్పందించింది.

"పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలను పెట్టినప్పుడు కామన్ అడ్రస్ ట్యాగ్‌లను ఇస్తుంటాం. వాటిపై అభ్యర్థులు, వారి ఏజెంట్ల సంతకాలు తీసుకుంటాం. మీరు (టీఎంసీ) పేర్కొన్న కేంద్రాల్లో ఈవీఎం, వీవీప్యాట్లను పెట్టిన సమయంలో కేవలం భాజపా అభ్యర్థికి చెందిన ఏజెంట్ మాత్రమే అందుబాటులో ఉన్నారు. అందుకే ఆయన సంతకం తీసుకున్నాం. ఆ తర్వాత పోలింగ్ జరుగుతున్న సమయంలో మిగతా ఏజెంట్ల సంతకాలు కూడా వాటిపై పెట్టించాం. పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంల ఏర్పాటు సమయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటిస్తాం. ఈ ప్రక్రియంతా వీడియోగ్రాఫ్ చేస్తాం. సీసీటీవీల్లోనూ రికార్డ్ అవుతుంది" అని ఈసీ స్పష్టం చేసింది.

## కేరళలో భారీ వర్షాలు

**- 11 మంది మృతి**

**కొచ్చి:** ఉత్తర భారతదేశం వడగాలులకు అల్లాడిపోతుండగా.. దక్షిణాది రాష్ట్రమైన కేరళను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. గత రెండు రోజులుగా కేరళలో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. దీంతో తిరువనంతపురం, కొచ్చి, త్రిస్సూర్, కోజికోడ్, ఎర్నాకులం, పతనంతిట్ట, అలప్పుజా, కొట్టాయం, ఇడుక్కి పాలక్కాడ్, మలప్పురం, కోజికోడ్, వయనాడ్ సహా పలు ప్రధాన నగరాలు పూర్తిగా జలమయమయ్యాయి. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు ఏడు జిల్లాలకు శనివారం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. తిరువనంతపురం, కొల్లాం, అలప్పుజా, ఎర్నాకులం, కోజికోడ్, కన్నూర్, కాసరగోడ్ జిల్లాలకు ఐఎండీ ఎల్లో హెచ్చరికలు ఇచ్చింది. ఈ జిల్లాల్లో 6 సెంటీమీటర్ల నుంచి 11 సెంటీమీటర్ల మధ్య వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. మరోవైపు భారీ వర్షం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా కనీసం 11 మరణాలు నమోదైనట్లు రాష్ట్ర రెవెన్యూ మంత్రి కె.రాజన్ తెలిపారు. మే 9 నుంచి 23 వరకూ ఈ మరణాలు నమోదైనట్లు చెప్పారు. 11 మందిలో ఆరుగురు నీటిలో గల్లంతై మరణించగా.. క్వారీ ప్రమాదంలో ఇద్దరు, పిడుగుబాటుకు ఇద్దరు, ఇల్లు కూలి ఒకరు మరణించినట్లు వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. నీటి ప్రవాహాలు, తీర ప్రాంతాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.



## ఓటమికి మలిఖార్జున ఖర్గేను బలిపశువును చేస్తారు: ప్రధాని మోదీ



**పట్నా:** లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా" కూటమి ఓటమి ఖాయమని... దీనికి మల్లికార్జున ఖర్గే ను కాంగ్రెస్ బలిపశువును చేస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అనంతరం ఆ పార్టీ 'రాచకుటుంబం' విదేశీ పర్యటనలకు వెళ్లిపోతుందని తెలిపారు. బీహార్‌లోని కారాకాట్, పాటలీపుత్రల్లో నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల ప్రచార సభల్లో మోదీ పాల్గొని, ప్రసంగించారు. 'ఇండియా' కూటమి తన దాస్యాన్ని చాటుతూ... ముస్లిం ఓటు బ్యాంకును ప్రసన్నం చేసుకునేందుకు వారిముందు ముజ్రా (నృత్యం) చేస్తోందని ఆరోపించారు. "ఆర్జేడీ పాలనలో రాష్ట్రంలో అపహరణలు, హత్యలు సర్వసాధారణమే. కొన్ని రాష్ట్రాల సీఎంలు బీహారీలను దుర్భాషలాడుతుంటే ఆర్జేడీ మాత్రం నోరు మెదపదు. వారి ఆత్మగౌరవాన్నీ పట్టించుకోదు. ప్రస్తుత ఎల్‌ఈడీ బల్బుల యుగంలోనూ లాంతరుతో (ఆర్జేడీ ఎన్నికల గుర్తు) తిరుగుతూ.. రాష్ట్రం మొత్తాన్ని చీకట్లో ఉంచి, కేవలం తన ఇంటిని మాత్రమే వెలిగిస్తోంది. భూములు తీసుకుని ఉద్యోగాలు ఇచ్చినవారు జైలు ఊచలు లెక్కపెట్టాల్సిందే. అవినీతిపరులంతా కటకటాల వెనక్కి వెళ్లాల్సిందే" అని ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్, ఆయన కుటుంబాన్ని ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఎస్సీలు, వెనకబడిన తరగతుల రిజర్వేషన్లను కాజేసేందుకు 'ఇండియా' కూటమి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటానని మోదీ తెలిపారు. "శక్తిమంతమైన భారత్‌కు ప్రపంచవేదికపై సరైన న్యాయం చేయగల ప్రధాని అవసరం. కానీ, ఈ పదవి విషయంలో విపక్ష కూటమి... కుర్చీలాట ఆడాలనే ఉద్దేశంతో ఉంది. కాంగ్రెస్, ఆర్జేడీ, ఎన్‌సీపీ, సమాజ్‌వాదీ తదితర కుటుంబ పార్టీలకు చెందినవారు ప్రధానిగా కొద్దికాలం పాటు కొనసాగాలని చూస్తున్నారు. ఎన్నికలు ముగియడానికి ముందే ప్రతిపక్ష కూటమి తన ఎగ్జిట్ పోల్స్‌తో ముందుకువచ్చింది. త్వరలో వారు ఈవీఎంలపై పడి ఏడుస్తారు" అని ఎద్దేవా చేశారు.

## కార్లతో ఢీ కొట్టి...కర్రలతో దాడులు చేసి...

**- కర్నాటకలో హైవేపై గ్యాంగ్ వార్**



**బెంగళూరు:** రెండు వర్గాల మధ్య గ్యాంగ్ వార్ జరిగింది. కార్లను వేగంగా నడిపి, వ్యక్తులను తొక్కించి హింసాత్మక ఘర్షణకు పాల్పడ్డారు. కార్ల నుంచి కిందకు దిగి దాడులు చేసుకుని బీభత్సం సృష్టించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కర్ణాటకలోని ఉడిపి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఈ నెల 18న కుంజిబెట్టులోని ఉడిపి-మణిపాల్ జాతీయ రహదారిపై ఒక గ్యాంగ్‌లోని రెండు వర్గాల మధ్య హింసాత్మక ఘర్షణ జరిగింది. రెండు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఆ తర్వాత కొంత మంది వ్యక్తులు కార్ల నుంచి బయటకు వచ్చారు. ప్రత్యర్థి ముఠా సభ్యులపై దాడులు చేశారు. ఈ ఘర్షణ సందర్భంగా రివర్స్‌లో వేగంగా వచ్చిన కారుతో ఒక వ్యక్తిని తొక్కారు. అలాగే మరికొందరిని కారుతో ఢీకొట్టారు.కాగా, కార్లతో బీభత్సం సృష్టించిన ఈ ఘర్షణపై పోలీసులు స్పందించారు. ఈ కేసులో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. ఒక స్విఫ్ట్ కారు, రెండు ద్విచక్ర వాహనాలు, కత్తులు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న ఇతర నిందితులను తర్వలో పట్టుకుంటామని పోలీస్ అధికారి తెలిపారు. మరోవైపు కార్లతో ఘర్షణకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

చైతన్యరథం

# బీహార్ భారమంతా మోదీపైనే..!



- నీరుకారిపోయిన నితీష్‌కుమార్
- మోదీ మ్యాజిక్‌పైనే ఆధారపడ్డ ఎన్డీయే
- పేదలను ఆకర్షిస్తున్న మోదీ ప్రచారం

**పాట్నా:** ఉత్తరభారతదేశ రాజకీయాల్లో బీహార్‌కు తగిన ప్రాధాన్యత ఉంది. 40 లోక్‌సభ స్థానాలున్న ఈ రాష్ట్రంలో గత ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 39 స్థానాలను గెల్చుకుంది. ఈసారీ తమ పట్టును నిలుపుకోవాలని ప్రయత్నిస్తోంది. ఆర్‌జేడీ,కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు కూటమిగా ఏర్పడి గట్టి సవాల్‌నే విసురుతున్నాయి. అయితే ఈ రాష్ట్రంలో గత 18 ఏళ్లుగా ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న నితీష్‌కుమార్‌పై కొంత వ్యతిరేకత ఉంది. ప్రతిపక్షనేత తేజస్వీయాదవ్ దూకుడు ప్రచారంతో నితీష్‌కుమార్ కొంతమేరకు నీరుకారి పోయారు. అయితే ఆ లోటు ప్రధాని మోదీ భర్తీ చేస్తున్నారు. బీహార్‌లో మోదీ సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఆయన ర్యాలీలకు పెద్దఎత్తున ప్రజలు హాజరౌతున్నారు. ఇప్పటి వరకు మోదీ 15 బహిరంగ సభల్లో పాల్గొన్నారు. అంతేకాక పాట్నాలో రోడ్ షో కూడా నిర్వహించారు. ఒక ప్రధాని రాష్ట్రంలో ఇన్ని బహిరంగసభల్లో పాల్గొనడం ఇదే మొదటిసారి. అంతేకాదు మొదటిసారిగా ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీకి చెందిన పీఎం బీహార్‌లో రెండు సార్లు రాత్రి బస చేయడం కూడా ఇదే మొదటిసారి. ఇలా మోదీ తన మొత్తం ఎన్నికల ప్రచారంలో బీహార్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చారు.

### ఎన్డీయే అభ్యర్థులందరికీ మోదీనే కావాలి!

రాష్ట్రంలో స్టార్ క్యాంపెయినర్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఉన్నప్పటికీ పార్టీలకతీతంగా ఎన్డీయే అభ్యర్థులందరు మాత్రం తమ నియోజవకవర్గంలో జరిగే సభలకు ప్రధాని మోదీనే రావాలని కోరుకున్నారు. మోదీ అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి కారణంగా ఆయన పట్ల బీహార్ ప్రజల్లో చాలా ఆదరణ ఉంది. ఆయన ప్రసంగాలు ప్రజలను చాలా బాగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా లాలూ కుటుంబాన్ని, కాంగ్రెస్ పార్టీ గాంధీ కుటుంబాన్ని టార్గెట్ చేస్తూ ఆయన చేస్తున్న ప్రసంగాలకు ప్రజలు హర్షాతిరేకాలు వెలిబుచ్చుతున్నారు. ఎన్డీయే ఎంపీ అభ్యర్థులుగా చాలా మంది పాతవారనే కొనసాగించారు. వీరిపైన కొంత వ్యతిరేకత అయితే ఉంది. తమ ఎంపీ తామకేమీ చేయలేదని, అయినప్పటికీ ప్రధానిగా మోదీని తాము చూడాలనుకుంటున్నామని, అందుకని తమ ఎంపీ అభ్యర్థిని గెలిపించుకుంటామని, ఇతను గెలిచాడంటే కేవలం మోదీ కారణంగానే గెలుస్తాండంటూ ఎక్కడిక్కడ స్థానికంగా ప్రజలు చెబుతున్నారు. గత ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ప్రతిపక్షం కన్నా 22 శాతం అధికంగా ఓట్లను పొందగలిగింది. ఈసారి పోటీ కొంచెం తీవ్రంగా ఉన్నప్పటికీ మోదీ ఇమేజ్ కారణంగా అంతే స్థాయిలో ఓట్లను పొంది తిరిగి 39 స్థానాలను గెలవగమనే ధీమాలో స్థానిక బిజేపి నేతలు ఉన్నారు. ఈసారి ఎన్డీయే కూటమిలోకి అదనంగా గతంలో ప్రతిపక్షం వైపు ఉన్న జతిన్‌రామ్ మాంఝీ, ఉపేంద్ర కుశ్వాహా చేరారు.

### పేదలందరూ మోదీ వైపే..

బీహార్ వెనుకబడిన రాష్ట్రం అని అందరికీ తెలిసిందే. ఇక్కడ పేదరికం కూడా ఎక్కువే. ప్రజలకు కనీస జీవన ప్రమాణాల స్థాయి చాలా తక్కువగా ఉంటుంది. అలాంటి గత పదేళ్లుగా మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బీహారీ ప్రజలకు ఎంతో ఊరట నిచ్చాయి. ప్రతి నెల ఐదు కేజీల బియ్యం ఉచితంగా సరఫరా చేస్తుండడంతో పేదల్లో ఆయనపై ఎనలేని ఆదరణ నెలకొంది. " మోదీ కారణంగా మాకు ప్రతి నెలా ఐదు కేజీల బియ్యం వస్తోంది. మీకు ఇక ఇంకెవరికి ఓటు వేస్తాం" అని గోరియాకొత్తికి చెందిన సోహన్ సాహు చెప్పారు. అలాగే జెహనాబాద్‌కు చెందిన జీవన్ కుశ్వాహా మాట్లాడుతూ " నా భార్య చెప్పినా నేను వినను. నేను బీజేపీకే ఓటు వేస్తాను. ఎందుకంటే ఆయన కారణంగానే మాకు టాయిలెట్, వంటగ్యాస్, నెలకు ఐదు కేజీల బియ్యం లభిస్తున్నాయి" అని చెప్పారు. ఇలా చాలా మంది ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, దళితులు సంక్షేమ పథకాల కారణంగా మోదీ వైపు మొగ్గుచూపుతున్నారు.

## ఆ దంపతుల విడాకులకు ఎలాన్ మస్క్‌నే కారణం

### న్యూయార్క్‌టైమ్స్ సంచలన కథనం



**న్యూయార్క్:** అపర కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ మరోసారి వార్తల్లో నిలిచారు. గూగుల్ సహ వ్యవస్థాపకుడు సెర్గీ బ్రిన్ భార్య నికోల్ షానన్‌తో ఆయన వివాహేతర బంధం సాగించారని, అందువల్లే సెర్గీ దంపతులు విడిపోయారని న్యూయార్క్ టైమ్స్ ఓ కథనం ప్రచురించింది. 201లో నికోల్ న్యూయార్క్‌లో తన పుట్టినరోజు వేడుకలు ఏర్పాటుచేశారు. ఆ పార్టీకి సెర్గీ స్నేహితుడైన ఎలాన్ మస్క్ కూడా హాజరయ్యారు. ఆ సమయంలోనే వీరి మధ్య ప్రేమ బంధం మొదలైనట్లు సదరు కథనం పేర్కొంది. అదే ఏడాది డిసెంబరులో మియామీలో మస్క్ సోదరుడు ఇచ్చిన విందులో నికోల్ పాల్గొన్నారు. అక్కడ వీరిద్దరూ కెటమిన్ డ్రగ్స్ తీసుకున్నారని, కొన్ని గంటల పాటు కన్పించకుండా పోయారని ఆ పార్టీకి వచ్చిన నలుగురు ధృవీకరించినట్లు న్యూయార్క్ టైమ్స్ కథనం వెల్లడించింది. మస్క్‌తో తాను శారీరక సంబంధం కొనసాగిస్తున్నట్లు నికోల్ తన భర్త సెర్గీ బ్రిన్, ఇతర కుటుంబసభ్యుల ముందు అంగీకరించారట. ఈ విషయాన్ని మరో ముగ్గురు విశ్వసనీయ వర్గాలు చెప్పినట్లు ఆ కథనం పేర్కొంది. ఈ పార్టీ జరిగిన రెండు వారాల తర్వాత నుంచి విడివిడిగా ఉన్న సెర్గీ, నికోల్ 2022లో విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. దాదాపు 18 నెలల తర్వాత గతేడాది వీరికి విడాకులు మంజూరయ్యాయి.

ప్రస్తుతం నికోల్ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి రాబర్ట్ ఎఫ్ కెన్నడీ జూనియర్‌కు రన్నింగ్ మేట్‌గా పోటీ చేస్తున్నారు. రెండేళ్ల కిందటే మస్క్, నికోల్ అఫైర్ వార్తలు బయటకు రాగా... వీరిద్దరూ కొట్టిపారేశారు. ఆమెతో తనకు ఎలాంటి బంధం లేదని మస్క్ అప్పట్లో ట్వీట్ చేశారు. మరోవైపు, ఈ వ్యవహారం కారణంగా మస్క్, సెర్గీ స్నేహబంధం కూడా ముగిసినట్లు వార్తలు వచ్చాయి. మస్క్ సెర్గీ ఒకప్పుడు మంచి మిత్రులు. టెస్లా సంస్థ తయారుచేసిన తొలి కార్లను అందుకున్నవారిలో సెర్గీ కూడా ఒకరు. అంతేగాక, 2008లో మాంద్యం సమయంలో టెస్లా కార్యకలాపాలు కొనసాగించేందుకు సెర్గీ 5 లక్షల డాలర్లు సాయం చేశారు. మస్క్‌కు చెందిన కంపెనీల్లో ఆయనకు పెట్టుబడులు కూడా ఉండేవి. అయితే, ఈ వ్యవహారంతో వాటిని ఉపసంహరించుకుంటున్నట్లు తెలుస్తోంది.

## ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ సమ్మె..

- ఆగిపోయిన 70 శాతంపైగా విమానాలు



**పారిస్:** ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లోని అత్యంత రద్దీగా ఉండే ఓర్లీ విమానాశ్రయం ఒక్కసారిగా బోసిపోయింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ సామూహిక సమ్మెకు దిగడంతో దాదాపు 70 శాతానికి పైగా విమానాలు రద్దయ్యాయి. ఈమేరకు ఫ్రాన్స్ పౌరవిమానయాన శాఖ వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం... శనివారం ఉదయం నుంచి ఆదివారం రాత్రి వరకు విమానాల రాకపోకలు నిలిచిపోనున్నాయి. దీంతో ప్రయాణికులు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని డీజీఏసీ సూచించింది. జులై 28న పారిస్ ఒలింపిక్స్ ప్రారంభోత్సవానికి నగరం సిద్ధమవుతున్న తరుణంలో ఈ సమ్మె జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఓర్లీ విమానాశ్రయ నిర్వాహకులు తక్కువ సిబ్బందితో కాలం వెళ్లదేస్తున్నారని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు ఆరోపిస్తున్నారు. ఒప్పంద ప్రాతిపదికన కొందరిని నియమిస్తున్నారని, ఇదే కొనసాగితే 2021 నాటికి రెగ్యులర్ సిబ్బంది కొరత ఏర్పడుతుందని, ఖాళీల భర్తీపై స్పష్టమైన ప్రకటన వచ్చేంతవరకు విధుల్లోకి చేరబోమని వారు స్పష్టంచేశారు. ఉద్యోగుల చర్యను అక్కడి ప్రభుత్వం ఖండించింది. కొంతమంది స్థానిక ఏజెంట్ల మాటలు వినే ఉద్యోగులు సమ్మెకు దిగారని, ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమానయానశాఖ డిప్యూటీ మంత్రి ప్యాట్రిస్ వెర్గ్రిట్ మీడియాకు తెలిపారు. సిబ్బందితో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. విమాన సిబ్బంది ఇలా హఠాత్తుగా సమ్మెకు దిగడం నెల రోజుల వ్యవధిలో ఇది రెండోసారి. మే ప్రారంభంలో సమ్మె కారణంగా యూరప్ దేశాలకు పెద్దసంఖ్యలో విమాన సర్వీసులు రద్దయిన సంగతి తెలిసిందే. విమానాశ్రయ అధికారులు, అక్కడి ప్రధాన లేబర్ యూనియన్ ఎస్ఎన్‌సీటీఏ మధ్య చర్చలు సఫలమవడంతో అప్పటి వివాదం ముగిసింది. తాజాగా రెండో అతిపెద్ద లేబర్ గ్రూప్ యూఎన్ఎస్ఏ- ఐసీఎన్ఏ సమ్మెకు పిలుపునిచ్చింది.

## పొడవైన గోళ్లతో గిన్నిస్ రికార్డు సృష్టించిన అమెరికన్ మహిళ

**వాషింగ్టన్:** అమెరికాకు చెందిన డయానా ఆర్మ్‌స్ట్రాంగ్ అనే మహిళ గిన్నిస్ రికార్డు సృష్టించారు. ప్రపంచం లోనే అత్యంత పొడవైన గోళ్లు కలిగిన మహిళగా గిన్నిస్ రికార్డును సొంతం చేసుకున్నారు. ఆమె చేతి వేళ్లకు 1806.58 సెం.మీ (12 అడుగుల 10.4 అంగుళాల) పొడవైన గోళ్లు ఉన్నట్లు గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రతినిధులు వెల్లడించారు. ఆమె 25 ఏళ్లుగా తన గోళ్లను పెంచుతోందని, అవి మినీ స్కూల్ బస్సు కంటే పొడవుగా ఉన్నాయని వారు తెలిపారు. 1991లో తన పెద్ద కుమార్తె లతీషా ఆస్తమాతో మరణించడంతో డిప్రెషన్ లోకి వెళ్లానని డయానా తెలిపారు. లతీషాకు పొడవైన గోళ్లంటే ఇష్టమని అందుకే అప్పటినుంచి తన కూతురి గుర్తుగా గోళ్లు పెంచుతున్నానని ఆమె పేర్కొన్నారు. అవి అందంగా కనిపించేందుకు వివిధ రంగులతో తరచూ పెయింట్ చేసుకుంటానని తెలిపారు. తాజాగా ప్రపంచ రికార్డు సాధించడంతో ఆమె ఆనందం వ్యక్తంచేశారు. దీనికి సంబంధించిన పోస్టును గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ తన



అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పోస్టు చేసింది.